# ఈరోజు తెలంగాణ

ప్రజల ఆయుధం..



## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు


ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 110 సోమవారం12-5-2025


# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గజగజ

- దాయాదికి గట్టి గుణపాఠం చెప్పాం ఉగ్రవాదం అంతమే ఆపరేషన్ లక్ష్యం ముష్కరుల శిబిరాలను గురిచూసి కొట్టాం, దాడుల్లో 100 మంది హతం పౌరులే లక్ష్యంగా పాక్ ప్రతిదాడులు డ్రోన్లు, మానవరహిత
- విమానాలను సమర్థవంతంగా తిప్పికొట్టాం పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలు తుత్తునియలు భారత్ దాడుల్లో 40 మంది పాక్ సైనికులు
- మ్మతి మళ్లీ దాడులు చేస్తే తీవ్రమైన ప్రతిచర్యలు మీడియా సమావేశంలో త్రివిధ దళాల ఉన్నతాధికారుల స్పష్టీకరణ




**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని అంతం చేయడమే 'ఆపరేషన్ సిందూర్'లక్ష్మని భారత సైన్యం స్పష్టం చేసింది. తాము చేపట్టిన ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో పాక్‌లోని ఉగ్రవాదుల శిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26మంది అమాయకు లను ముష్కరులు పొట్టన పెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాలకు చెందిన అధికారులు ఆదివారం మీడియా సమావేశంలో కీలక విషయాలను వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్(పిఒకె)లో 5,పాక్‌లో 4 ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసినట్లు వారు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా సమాధాన మివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరయిన సమాధానమివ్వాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దుకు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్ర శిబిరాలపై దాడి చేశాం.ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు హతమ య్యారు. ఈ దాడులతో పాకిస్థాన్ గజగజలా డిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా దాడులకు దిగింది. అనంతరం దానికి

మిగతా 2లో

# రావల్పిండి పిండి



- పాక్ సైనిక ప్రధాన కేంద్రంలోనూ భారత సేనలగర్జన
- బ్రహ్మోస్ క్షిపణితోభారత్‌కు ఖండాంతర ఖ్యాతి
- లక్నోలో క్షిపణి ఉత్పత్తి
- కేంద్రం ప్రారంభిస్తూ రక్షణ
- మంత్రి రాజ్‌నాథ్ వ్యాఖ్యలు

**లక్నో :** మన వీర భారతీయ సైన్యం పరాక్రమం ఎనలేనిది, తిరుగులేనిది. ఈ సైనిక పరాక్రమం పాకిస్థాన్ సైనిక ప్రధాన స్థావరం ఉన్న రావల్పిండి వరకూ దూసుకువెళ్లె , పరాక్రమించి గర్జించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో అరివీర భయంకర బ్రహ్మోస్ ఖండాంతర క్షిపణి ఉత్పత్తి కేంద్రం వర్చువల్ ప్రారంభోత్సవ సభలో రక్షణ మంత్రి మాట్లాడారు. ఉగ్రవాద అణచివేతకు ఇటీవల మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యనే కాకుండా, ఉగ్రవాదంపై మన పోరులో ఇమిడి ఉన్న రాజకీయ , సామాజిక వ్యూహాత్మకతకు ప్రతీక అయిందన్నారు. మన విశ్వాసాలకు మన తరాల ఆచరణ క్రమానికి అనుగుణంగానే దాడికి దాడి అనే రీతిన ఈ సైనిక చర్యను చేపట్టారు.

ఇది కేవలం పాకిస్థాన్ సరిహద్దుల్లోని వారి సైనిక కేంద్రాలపై దాడికి దిగడమే కాకుండా మనం మరింత సుదూరం వెళ్లి రావల్పిండిలోని పాకిస్థాన్ సైనిక ప్రధాన కేంద్రాలకు కూడా మనం మన శక్తిని ఆయుధ పాటవాన్ని రుచి చూ పామని రక్షణ మం త్రి తెలిపారు. ఈ ఆపరేషన్ కేవలం ఉగ్రవాదుల ఏరివేత కు సంకల్పించింది. ఈ క్రమంలో మనం నిర్ణీత లక్షాలను ఎం చుకుని ముందుకు సాగాం, పాక్ పౌరులకు ఎటువంటి ము ప్పు తలెత్తకుండా కేవలం ఉగ్ర శిబిరాల ధ్వంసంతో ఆపరేషన్ జరిగిందని తెలిపారు. ఎక్కడైతే ఉగ్ర శిబిరాలు నెలకొని ఉన్నాయో, గుర్తించి వాటిని నేలమట్టం చేయడం జరిగింది.

అంతేకాకుండా భారత వ్యతిరేక, విద్వేషకర శక్తులకు కూడా మనం ఏమిటనేది చాటి చెప్పామని మంత్రి స్పష్టం చేశారు.

**భారతీయ విలువల వ్యూహాత్మక ఆపరేషన్**

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగిన అత్యంత కీలకమైన వ్యూహాత్మక పోరు ఆపరేషన్ సిందూర్ అని వివరించారు. మన విజయం ఖండాంతరం అయింది. ప్రపంచవ్యాప్తంగా నిలిచింది. ఇప్పుడు భారతీయ సైనిక పాటవానికి సర్వత్రా బ్రహ్మాండరీతిలో అభినం దనలు వెల్లువెత్తుతున్నాయని రక్షణ మంత్రి స్పందించారు.

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు ఎక్కడున్నా వారు క్షేమంగా ఉండలేరు.

ఇది భారతీయ సైన్యపు ధర్మయుద్ధం, మన సేనలు ఏ స్థాయిలోనూ అక్కడి పౌరులకు కీడు తలపెట్టలేదు. కానీ భారత్ దాడికి తట్టుకోలేక పాకిస్థాన్ మన పల్లెలపై పౌరులపై దాడికి దిగిందని,

మిగతా 2లో



# ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

- ఇంజినీరింగ్ టాప్10 ర్యాంకులు
- వారివే అగ్రికల్చర్ విభాగంలో ఐదో ర్యాంకు దక్కించుకున్న ఒకేఒక అమ్మాయి ఇంజినీరింగ్‌లో 73.26 శాతం, అగ్రికల్చర్‌లో 87.52 శాతం ఉత్తీర్ణత ఈసారి విద్యార్థుల సెల్‌ఫోన్లకే మార్కులు,ర్యాంకుల వివరాలు ఫలితాలు
- విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉన్నతాధికారులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎప్‌సెట్ 2025 ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ విభాగం లో 2,07,190 విద్యార్థులు హాజరు కాగా, 1,51,779 మంది (73.26 శాతం) ఉత్తీర్ణత సా ధించారు. అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో 81, 198 విద్యార్థులు హాజరు కాగా, 71,309 (87. 82 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. ముఖ్యమంత్రి

మిగతా 2లో

# పుష్కరాలకు సర్వం సిద్ధం



2లో

- 15 నుంచి 26 వరకు సరస్వతి పుష్కరాలు తొలి రోజున పుష్కరాలను ప్రారంభించనున్న సిఎం పాల్గొననున్న పీఠాధిపతులు
- లక్షలాదిగా తరలిరానున్న భక్తులు కాళేశ్వరంలో సకల ఏర్పాట్లు భక్తులకు సమాచారం కోసం ప్రత్యేక యాప్ రూ.25 కోట్లతో పుష్కర అభివృద్ధి పనులు

# నేడు అందగత్తెల ఆధ్యాత్మిక పర్యటన



2లో

- బుద్ధవనాన్ని సందర్శించనున్న మిస్ వరల్డ్ భామలు
- హైదరాబాద్‌లో చౌమహల్లా ప్యాలెస్ సందర్శన 14న రామప్ప ఆలయం,
- వేయి స్తంభాల గుడి, వరంగల్ పోర్టుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు

# విద్యార్థులపై రేవంత్‌కు చులకన భావం



2



2లో

# ఘోర ప్రమాదం: లోయలో పడ్డ బస్సు.. 21 మంది దుర్మరణం

# 'పుల్వామా టెర్రర్ ఎటాక్ మా పనే'.. అంగీకరించిన పాక్ అధికారి



2

# ఆపరేషన్ సిందూర్‌తో పాక్ గజగజ

తగిన మూల్యం కూడా చెల్లించుకుంది. భారత్ చేపట్టిన'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా ఉగ్రవాదుల శిబిరాలపై జరిపినదాడుల్లో ఇండి యన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసి 814 హైజాకర్లు, పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు పలువురు హతమయ్యారు. వారిలో యూసఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు' అని ఆర్మీ డిజిఎంఓ రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైనికులు మృతి!**

ఈ నెల 8, 9 తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ ప్రయత్నించింది. డ్రోన్లు, మానవ రహిత విమానాలు మనవైపు దూసుకువచ్చాయి. వాటినన్నిటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజుల పాటు కొనసాగిన దాడుల్లో 35నుంచి 40 మంది పాక్ సైనికులు మరణించి ఉంటారని అంచనా వేస్తున్నాం' అని డిజిఎంఓ పేర్కొన్నారు. ఆ రోజు రాత్రి పాక్ వైమానిక స్థావరాలు, ఇతర కీలక స్థావరాలపై దాడులు చేసిన తర్వాత వైమానిక దళానికి చెందిన పైలట్లు అందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని ఆర్మీ అధికారులు చెప్పారు. తాము రెండు భారతీయ యుద్ధ విమానాలను కూల్చి వేశామని పాక్ చెప్పుకోవడం గురించి అడగ్గా ఇప్పటికీ యుద్ధ పరిస్థితి ఉందంటూ దానికి సమాధానం ఇవ్వడానికి ఎయయిర్‌మార్షల్ ఎకె భారతి నిరాకరించారు. భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో పాక్‌కు సైన్యం స్పష్టమైన సందేశం ఇచ్చింది. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పరిణామాలు ఉంటాయో తెలియజేశాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియాసముద్రంలో నౌకాదళం సర్వ సన్నద్ధంగా ఉంది. కశ్మీర్‌నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు పాక్ ప్రయత్నించింది. గుంపులు, గుంపులుగా డ్రోన్లతో దాడులకు యత్నించిందని త్రివిధ దళ అధికారులు వెల్లడించారు.

**మళ్లీ దాడులు చేస్తే..**

పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకు కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి సైనికాధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తిస్థాయి అధికారాలు ఇచ్చారని డిజిఎంఓ స్పష్టం చేశారు.

**ఐదుగురు భారత జవాన్లు మృతి**

కాగా, పాక్‌తో జరిగిన ఘర్షల్లో అయిదుగురు భారత జవాన్లు మృతి చెందినట్లు ఆర్మీ అధికారులు వెల్లడించారు. అయితే పాకిస్థాన్ చాలా మందినే కోల్పోయిందని కూడా వారు చెప్పారు.

# రావల్‌పిండి పిండి

పలు ఉదంతాలలో ఈ విషయం సుస్పష్టం అయింది. పొరుగుదేశంలో తలదా చుకుని విర్రవీగే ఉగ్రవాదుల దొంగచాటుగా వచ్చి సాగించిన ప్రతి దాడికి భారతీయ సేనలు తగు విధంగా జవాబు ఇచ్చాయని రక్షణ మంత్రి గుర్తు చేశారు.

**బ్రహ్మోస్‌తో సత్తా చాటాం**

భారతీయ సైన్యం ధైర్య సాహసాలకు ప్రతీక,ఈ సైనిక పటి మ సందేశాన్ని ప్రపంచానికి మనం ఇప్పుడు బ్రహ్మోస్ క్షిపణి ద్వారా తెలియచేశామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. భారతీయ సైన్యం వీరత్వ సందేశం బ్రహ్మోస్ పాటవంతో దశదిశలా వ్యాపించిందని రాజ్‌నాథ్ చెప్పారు. రక్షణ పటిమలో భారతదేశం ఇప్పుడు అత్యంత శక్తివంతమైన దేశా ల జాబితాలో నిలచింది. రోజురోజుకూ స్థిరంగా మన శక్తి పాటవం ఇనుమడిస్తోందని, ఇటీవలి పరిణామాల నేపథ్యం లో ఈ విషయం మరింత స్పష్టం అయిందని వివరించారు.

**రక్షణ రంగంలో స్వయం సమృద్ధి**

బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి అతి పెద్ద కేంద్రంగా లక్నోలోని బిఐటిఎఫ్ సెంటర్ రూపుదిద్దుకుంది. రక్షణ రంగంలో పూర్తి స్థాయి స్వయంసమృద్ధి, మన శక్తిపై మనం ఆధారపడటం వంటి కీలక అంశాలకు ఈ కేంద్రం నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సొంత నియోజవర్గం లక్నోలోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఈ కేంద్రం ఏర్పాటు అయింది. డిఫెన్స్ కారిడార్ అంతర్భాంగా ఇప్పుడు ప్రభుత్వ ప్రైవేటు సహకారం పరస్పర ప్రాతినిధ్యం అత్యంత కీలక విషయంగా మారిందని రక్షణ మంత్రి తెలిపారు.

# ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఎప్‌సెట్ ఎప్‌సెట్ 2025 చైర్మన్ టి. కిషన్ కుమార్ రెడ్డి, కన్వీనర్ డా.బి.డీన్ కుమార్, కో కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎప్‌సెట్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు, నిర్వాహకులకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.ఎప్‌సెట్‌లో అబ్బాయిలు ర్యాంకుల పంట పండించారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్-10 ర్యాం కుల్లో 10 ర్యాంకులు అబ్బాయిలకే దక్కాయి.

ఫార్మా, అగ్రికల్చర్ ఎంసెట్‌లో టాప్ టెన్ ర్యాంకు ల్లో 10కి 9 ర్యాంకులు అబ్బాయిలు కైవసం చేసుకున్నారు. అగ్రికల్చర్ విభాగంలో టాప్ 10లో ఒకే ఒక అమ్మాయి నిలవడం విశేషం. మొదటి ప ది ర్యాంకుల్లో 9ర్యాంకులు అబ్బాయిలే కైవసం చేసుకోగా, 5వ ర్యాంకు బ్రాహ్మని రెండ్ల దక్కించుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో మొదటి ర్యాంకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థికి దక్కిం ది. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెం దిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు లభించగా, మాదాపూర్‌కు చెందిన ఉగడాల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్‌కు మూడో ర్యాంకు వచ్చాయి.

నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించిం ది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బందారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (నార్సింగి)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ శ్రీకార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది.

కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్యకు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన చాడ అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. పెద్దింటి రచ్చల సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి రెండ్ల (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, కొలన్ అఖిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, అర్జ శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి.

**విద్యార్థుల సెల్‌ఫోన్‌కే ఫలితాలు**

ఎప్‌సెట్ ఫలితాలు ఈసారి నేరుగా విద్యార్థుల సెల్‌ఫోన్‌కే వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎప్‌సెట్‌కు దరఖాస్తు చేసుకున్న సమయంలో విద్యార్థులు ఇచ్చిన ఫోన్ నెంబర్‌కు ఎప్‌సెట్‌లో ఆ విద్యార్థి సాధించిన మార్కులు, ర్యాంకుల వివరాలను ఎస్ఎంఎస్ ద్వారా పంపించారు. ఈసారి ఎప్‌సెట్ ప్రవేశ పరీక్షలలో ప్రాథమిక కీ లపై విద్యార్థులు అభ్యంతరాలు తెలిపేందుకు ఫీజు చెల్లించే విధానం అమలు చేశారు.

ప్రశ్నకు రూ.500 చొప్పున ఫీజు చెల్లించి విద్యార్థులు ప్రాథమిక కీ పై ఆన్‌లైన్‌లో అభ్యంతరాలు తెలిపారు. అయితే ఇది పూర్తిగా రీఫండబుల్ ఫీజు. విద్యార్థి ఒక ప్రశ్నపై అభ్యంతరం సమర్పించిన అనంతరం ప్రాథమిక కీలో వెల్లడించిన సమాధానం తప్పు అని తేలితే ఫలితాలు వెలువడిన ఏడు రోజులలోపు విద్యార్థి చెల్లించిన ఫీజు మొత్తాన్ని తిరిగి ఇచ్చేస్తారు. కాగా, ఎంపిసి విభాగంలో ఒక విద్యార్థి సమర్పించిన అభ్యంతరం సరైనదని తేలింది. దాంతో ఆ విద్యార్థికి ఏడు రోజుల్లో ఫీజు తిరిగి చెల్లించనున్నారు.

**స్వల్పంగా తగ్గిన ఉత్తీర్ణత**

ఎప్‌సెట్‌లో ఈసారి ఉత్తీర్ణత శాతం స్వల్పంగా తగ్గింది. ఈ ఏడాది ఇంజనీరింగ్‌లో 73.26 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, గత ఏడాది 74.98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో 87.82 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, గత ఏడాది 86.67 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్షలు పూర్తి కాగా, ఈనెల 2, 3, 4 తేదీల్లో ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 2,07,190 విద్యార్థులు హాజరు కాగా, ఫార్మా, అగ్రికల్చర్ విభాగంలో 81,198 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఎప్‌సెట్ ఫలితాల కోసం విద్యార్థులు వెబ్‌సైట్ https://eapcet.tgche.ac.in చూడాలి.

**ఇంజనీరింగ్ ఎప్‌సెట్ టాప్ 10 ర్యాంకర్లు**

మొదటి ర్యాంకు- పల్లా భరత్ చంద్ర(ఎపి, పార్వతీపురం మన్యం జిల్లా)

రెండో ర్యాంకు ఉడగండ్ల రామ చరణ్‌రెడ్డి(మదాపూర్, హైదరాబాద్)

మూడవ ర్యాంకు పమ్మిన హేమ సాయి సూర్య కార్తీక్(ఎపి, విజయనగరం జిల్లా)

నాలుగవ ర్యాంకు లక్ష్మి భార్గవ్ మెండె(నాచారం,హైదరాబాద్)

ఐదవ ర్యాంకు మంత్రిరెడ్డి వెంకట గణేష్ రాయల్ (మదాపూర్,హైదరాబాద్)

ఆరవ ర్యాంకు సుంకర సాయి రిశాంత్‌రెడ్డి(మదాపూర్,హైదరాబాద్)

ఏడో ర్యాంకు దుష్మిత్ బందారి(మదాపూర్, హైదరాబాద్)

ఎనిమిదవ ర్యాంకు బని బ్రాత మాజే(బడంగ్‌పేట్, రంగారెడ్డి)

తొమ్మిదొవ ర్యాంకు కొత్త ధనుష్‌రెడ్డి(నార్సింగి,రంగారెడ్డి)

పదో ర్యాంకు కొమ్మ శ్రీ కార్తీక్(మేడ్చల్)

అగ్రికల్చర్,ఫార్మా ఎప్‌సెట్ టాప్ 10 ర్యాంకర్లు

మొదటి ర్యాంకు సాకేత్‌రెడ్డి (మేడ్చల్)

రెండో ర్యాంకు సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)

మూడో చాడ ర్యాంకు అక్షిత్ (వరంగల్)కు 3వ ర్యాంకులు వచ్చాయి.

నాలుగవ ర్యాంకు సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)

ఐదవ ర్యాంకు రెండ్ల బ్రాహ్మణి (మాదాపూర్,హైదరాబాద్)

ఆరవ రాంకు గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి, హైదరాబాద్)

ఏడవ ర్యాంకు కొలను అఖిరానంద్‌రెడ్డి (నిజాంపేట,హైదరాబాద్)

ఎనిమిదవ ర్యాంకు భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్,రంగారెడ్డి)

తొమ్మిదవ ర్యాంకు శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ,హైదరాబాద్)

పదో ర్యాంకు అద్దుల శశికిరణ్‌రెడ్డి (బాలాపూర్, రంగారెడ్డి)

# 'పుల్వామా టెర్రర్ ఎటాక్ మా పనే'.. అంగీకరించిన పాక్ అధికారి

**న్యూఢిల్లీ :** పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలలో పాలుపంచుకుంటుందని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తోందని మరోసారి స్పష్టమైంది. స్వయంగా పాక్ వైమానిక దళ సీనియర్ అధికారి ఈ విషయాన్ని అంగీకరించారు. 2019లో జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన పుల్వామా ఉగ్రవాద దాడిలో 40 మంది భారత పారామిలిటరీ సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అయితే దాడితో తమకు సంబంధం లేదని పాక్ ఇన్నాళ్లు బుకాయిస్తూ వచ్చింది. తాజాగా ఈ దాడిలో తమ హస్తం ఉందని పాక్ సైన్యం ఒప్పుకుంది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత ఆర్మీ ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. దీంతో పాక్ భారత్ పై డ్రోన్లు, మిస్సైల్స్ దాడికి యత్నించింది. అప్రమత్తమైన భారత సాయుధ దళాలు దాడులను తిప్పి కొడుతూనే పాక్ పై దాడి చేశాయి. ఆ తర్వాత ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగించాయి. ఈ క్రమంలో మీడియాతో సమావేశమైన ఎయిర్ వైస్ మార్షల్ ఔరంగజేబ్ అహ్మద్ మాట్లాడుతూ.. పుల్వామాలో ఇప్పటికే వ్యూహాత్మక ఎత్తుగడను ప్రదర్శించామని అన్నారు. "పాకిస్తాన్ గగనతలం, భూమి, జలాలు లేదా ప్రజలకు ముప్పు పొంచి ఉంటే, ఎటువంటి రాజీ పడబోం. దానిని పట్టించుకోకుండా ఉండలేం. మా దేశానికి కట్టుబడి ఉంటాం. పాకిస్తాన్ ప్రజలు తమ సాయుధ దళాలపై కలిగి ఉన్న నమ్మకాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటాం. పుల్వామాలో మా వ్యూహాత్మక ప్రతిభ ద్వారా దానిని తెలియజేయడానికి ప్రయత్నించాం. ఇప్పుడు, మా కార్యాచరణ, వ్యూహాత్మక చతురతను ప్రదర్శించాం" అని ఔరంగజేబ్ అహ్మద్ పేర్కొన్నాడు.

# పుష్కరాలకు సర్వం సిద్ధం

**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:** త్రిలింగ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 15నుండి 26వరకు 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. ఈ పుష్కర మహోత్సవాలకు రాష్ట్ర ప్రభు త్వం సకల ఏర్పాట్లు చేస్తోంది. కాళేశ్వరం వద్ద గోదావరి నది, ప్రాణహిత నది కలువనుంది. అక్క డే అంతర్వాహిణిగా సరస్వతి నది కలుస్తుంది.

అందువల్ల ఈ ప్రాంతాన్నే పవిత్ర సంగమంగా భా విస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండడం తో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏ ర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. పుష్కర పనుల ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటిశాఖ మంత్రిశ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం నిత్యం సమీక్షలు, పనుల పరిశీలించి, త్వరితగతిన ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకుంటున్నారు.

పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దేశంలోని భక్తులందరూ పుష్కరాలకు చేరుకోవడానికి ఈ యాప్‌లో చూడవచ్చు. ఈవిధంగా ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేసింది.

**రూ.25 కోట్లతో పుష్కర అభివృద్ధి పనులు**

పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.25 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. నూతనంగా సరస్వతి ఘాట్‌ను నిర్మించారు. ఘాట్ వద్ద 20 అడుగుల సరస్వతి మాత నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. సాధారణ ఘాట్ వద్ద నూతన కమాన్‌ను నిర్మిస్తున్నారు. కాళేశ్వర ప్రధాన ఆలయం వద్ద ముందు భాగాన్ని మొత్తం సిసితో నిర్మించారు.

ప్రత్యేక ముగుదొడ్లు, దుస్తుల మార్చిడి గదుల నిర్మాణం. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. బస్‌స్టాండ్ నుండి త్రివేణి సంగమంనకు వెళ్లేందుకు రోడ్లు నిర్మించారు. భక్తులు తిరిగే ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు.

**12 రోజులు ప్రత్యేక పూజలు**

కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా వివిధ పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 12 రోజులు యాగాలు, తొలిసారిగా నదిలో హారతులు ఇవ్వనున్నారు. 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హారతిలో పాల్గొని, ఆలయాన్ని దర్శించుకొని నూతన సరస్వతి మాత విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. 12 రోజుల పాటు అశేష భక్తజనం పుష్కర స్నానాలు ఆచరించనున్నారు.

**చివరి దశకు చేరిన పుష్కర ఏర్పాట్లు**

పుష్కరాలు ప్రారంభమయ్యేందుకు మూడు రోజులే గడువు ఉండడంతో పుష్కర పనులు దాదాపుగా చివరి దశకు చేరున్నాయి. గోదావరి వద్ద సాధారణ ఘాట్ వద్ద నిర్మిస్తున్న ఆర్చి పూర్తిస్థాయిలో నిర్మించ పోవడంతో నదిలోకి భక్తులు వెళ్లేందుకు అడ్డంకిగా మారింది. పుష్కర రోడ్డులో పూటకో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటోంది. ప్రమాదాలు జరుగకుంటా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉంది.

భూపాలపల్లి, మంథని, చెన్నూర్ వైపు నుండి వచ్చే రహదారుల్లో ఇసుక లారీలు ఎక్కువగా నడుస్తుంటాయి. 12 రోజుల పాటు ఇసుక లారీలను నిలిపివేస్తే ప్రమాదాలు నివారించవచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నేడు అందగత్తెల ఆధ్యాత్మిక పర్యటన

**హైదరాబాద్ :** హైదరాబాద్ వేదికగా ఈ నెల 10 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా నిర్వహించే రోజు వారీ కార్యక్రమాల వివరాల ప్రణాళికను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆయా ప్రదేశాల్లో చేపట్టే ఈవెంట్లకు సంబంధించి అధికారికంగా అన్ని ఏర్పాట్లు స్థానిక అధికారులు సిద్ధం చేశారు. ఈ నెల 12న బౌద్ధ ఆధ్యాత్మిక పర్యటనకు ఏర్పాట్లు చేశారు. ప్రపంచ సుందరి 2025 పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన కొంతమంది పోటీ దారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. వీరి రాక సందర్భంగా నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనంలో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. సుమారు 30 దేశాలకు చెందిన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు సోమవారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఉన్న బుధవానాన్ని సందర్శిస్తారు. ముందుగా వీరంతా హైదరాబాద్ నుండి బయలుదేరి నల్గొండ జిల్లా, చింతపల్లి సమీపంలో ఉన్న అతిథి గృహం వద్ద కాసేపు ఆగుతారు.

అనంతరం అక్కడి నుండి బయలుదేరి విజయ్ విహార్ చేరుకుంటారు. అక్కడ ఫోటో సెషన్ తర్వాత బుద్ధవనం చేరుకుంటారు. ఈ సందర్భంగా సుమారు 24 మంది లంబాడా కళాకారులు వారికి లంబాడా నృత్యంతో స్వాగతం పలుకుతారు. మహా స్థూపం వద్ద స్వాగతం అనంతరం స్థూపం కనిపించేలా ఫోటో సెషన్ ఉంటుంది. ఇందుకుగాను అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత మహా స్థూపంలోకి ప్రవేశించిన తర్వాత మహా స్థూపానికి సంబంధించిన వివరాలను పురావస్తు శాఖ ప్రతినిధులు వివరిస్తారు. అక్కడే ప్రపంచ సుందరీమణులు ధ్యానం తర్వాత ఇక్కడే 25 మంది బౌద్ధ సన్యాసులు బైలికుప్ప మహా బోధి పూజలు నిర్వహించడం జరుగుతుంది.

అనంతరం జాతక వనాన్ని సందర్శిస్తారు. బుద్ధవనం ప్రాముఖ్యతను పురావస్తు, టూరిజమ్ ప్రతినిధి శివనాగిరెడ్డి ప్రపంచ సుందరీమణులకు వివరిస్తారు. జాతక వనం సందర్శన అనంతరం బుద్ధ చరితంపై 18 మంది కళాకారులు ఇచ్చే ప్రదర్శనను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు తిలకిస్తారు. రాత్రి భోజనం అనంతరం తర్వాత వీరు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

# విద్యార్థులపై రేవంత్‌కు చులకన భావం

- స్వతంత్ర భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి తన నివాసంనుంచి పోటీపరీక్షల ఫలితాలు విడుదల చేయలేదు సిఎం
- సెక్రటేరియట్ మొఖమేచూడడం లేదు ఇదేనా ప్రజాపాలన: హరీశ్‌రావు

**హైదరాబాద్ :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్ ఫలితాలను సిఎం రేవంత్‌రెడ్డి తన జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి విడుదల చేయడం అహంభావమని మాజీ మంత్రిహరీష్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

ఇది పాలన మీద, విద్యార్థుల మీద ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి, మంత్రు లు కూడా పోటీ పరీక్షల ఫలితాలను ఇంటి నుండి విడుదల చేయలేదని అన్నారు. అయితే కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి లేక జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి పాలన కొనసాగించే ఈ సిఎం, అటు పోలీసులను పని చేసుకోనివ్వడం లేదు, ఇటు అధికారులను పని చేయనివ్వడం లేదని ఆరోపించారు. సిఎం సెక్రటేరియట్ మొఖం చూడడం లేదని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఇదేనా..? అని ప్రశ్నించారు. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు హరీష్‌రావు శు భాకాంక్షలు తెలిపారు.

# ఘోర ప్రమాదం: లోయలో పడ్డ బస్సు.. 21 మంది దుర్మరణం

**కొలంబో :** శ్రీలంకలోఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కోట్మలేలోని కరండీ ఎల్లా నుంచి 78 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోగా.. 30 మంది తీవ్రంగా గాయపడ్డారు.

పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్లడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిని చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జైకా నిధులపై గంపెడాశలు

**మెట్రో విస్తరణలో కీలకంగా మారిన నిధుల సర్దుబాటు**

**డీపీఆర్ ఆమోదం, నిధుల కేటాయింపుపై స్పందించని కేంద్రం**

**జైకా నిధులతోనైనా పనులు చేపట్టేలా ప్రణాళికలు**

కాంగ్రెస్ సర్కార్ అట్టహాసంగా ప్రకటించిన మెట్రో విస్తరణకు నిధుల కొరత వెంటాడుతోంది. వాస్తవానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మెట్రో ఫేజ్-2 పనులు పూర్తిచేస్తామని ప్రకటించినా.. ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో జైకా లాంటి ఆర్థిక సంస్థలు చేసే సాయమే ప్రాజెక్ట్‌కు కీలకంగా మారనుంది. వివిధ ఆర్థిక సంస్థలు ఇచ్చే ఆర్థిక సాయంపైనే మెట్రో విస్తరణ ప్రాజెక్టు ఆధారపడి ఉందని తెలుస్తోంది. అయితే కేంద్రానికి పంపిన ఫేజ్-2 డీపీఆర్ ఇప్పటివరకు ఆమోదం పొందలేదు. దాదాపు మూడున్నర నెలలుగా డీపీఆర్ విషయంలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కానీ కేంద్ర ప్రభుత్వం మాత్రం సూత్రప్రాయంగా కూడా ఆమోదించలేదు. ఒకవేళ కేంద్రం త్వరలో ఆమోదించినా నిధుల సర్దుబాటు ఎలా అనే అంశం ప్రభుత్వానికి తలకు మించిన భారంగా మారింది.

**ఆరు కారిడార్లలో..** మెట్రో ఫేజ్-2లో భాగంగా ఆరు కారిడార్లలో 116.4 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరించేలా ప్రణాళికలు రూపొందించారు. ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్లు, ఆరో కారిడార్‌ను శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీకి 40 కిలోమీటర్లు, నార్త్ సిటీకి మరో 44 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించేందుకు ప్రతిపాదనలను తయారు చేయాల్సి ఉంది. మిగిలిన 5 కారిడార్ల నిర్మాణానికి అవసరమైన నివేదికలపై కేంద్రంతో మెట్రో సంస్థ సంప్రదింపులు చేస్తోంది. మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయంలో 48శాతం మేర జైకా, ఏడీబీ, ఎన్‌డీబీ(మల్టీ లెటరల్) వంటి ఆర్థిక సంస్థలతో ప్రాజెక్టు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇందులో మిగిలిన 7,313 కోట్లు(30శాతం) రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర వాటా రూ. 4230 కోట్లు(18శాతం) మేర చేపట్టనుంది. అయితే ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకునే అప్పులకు కేంద్రం గ్యారెంటీ ఇవ్వాల్సి ఉండగా, మిగిలిన 4శాతం మేర రూ.1,033 కోట్లను పీపీపీ విధానంలో సమకూర్చి ప్రాజెక్టును చేపట్టేలా డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును హైదరాబాద్ మెట్రో సంస్థ సిద్ధం చేసింది.

**ఆర్థిక వనరులే కీలకం..**

ఐదు కారిడార్లతోపాటు.. ఫోర్త్ సిటీ, నార్త్ సిటీ మెట్రో ప్రాజెక్టులన్నింటికి కూడా ఆర్థిక వనరులే కీలకంగా మారాయి. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నిధులు కేటాయింపు ఆశలు తక్కువే ఉన్నా ఆర్థిక సంస్థలు ప్రోత్సహిస్తే తప్పా.. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు ముందుకు కదిలే పరిస్థితి లేదు. ప్రభుత్వం కూడా నిధులను సర్దుబాటు చేస్తుందనే భరోసా లేకుండా పోయింది. అయితే కేంద్రం డీపీఆర్‌ను ఆమోదించినా నిధుల కేటాయింపులు అనుకున్నంత త్వరగా జరిగే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఇదే గనుక జరిగితే ఇతర ఆర్థిక




సంస్థలు ఇచ్చే నిధులపైనే మెట్రో విస్తరణ ఆధారపడి ఉంటుంది. దీని ఫలితంగా ప్రభుత్వం చెప్పిన డెడ్‌లైన్‌లోపు మెట్రో ఫేజ్-2 విస్తరణ పూర్తయ్యేనా అనే ప్రశ్నలు తలెత్తుఉన్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన ఫేజ్-2 పై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

## మియాపూర్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**శేరి లింగంపల్లి ఈరోజు తెలంగాణ మే 11** శేరి లింగంపల్లి డివిజన్ మియాపూర్ న్యూస్ పేపర్ ఆకర్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది

అధ్యక్షులు:– మహేష్ కుమార్

ఉపాధ్యక్షులు:– వీరేష్

జనరల్ సెక్రెటరీ:– సత్యనారాయణ

ఉమ్మడి సెక్రెటరీ:– హరినాథ్ రెడ్డి/

సిహెచ్ రమేష్

కోశాధికారి:– ఓం ప్రకాష్

కమిటీ మెంబర్స్:–

శ్రీకాంత్, బాలు, కేబి రాజు, జెపి నగర్, మహేష్. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.మే 11** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండలంలోని పారువెల్ల గ్రామ పరిధిలోని దుబ్బపల్లె చెందిన ఏలేటి ముత్యం రెడ్డి శుక్రవారం రాత్రి సుమారు రెండు గంటల సమయంలో అనారోగ్యం బాగా లేక పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం రాత్రి రెండు గంటలకు మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు.

## పాకిస్తాన్ కు గుణపాఠం నేర్పిన భారత ఆర్మీ.. ఇక నెక్స్ట్ టార్గెట్ ఎవరు?



జమ్మూ కాశ్మీర్ పోలీసుల రాష్ట్ర దర్యాప్తు సంస్థ దక్షిణ కాశ్మీర్‌లోని 20 ప్రదేశాలపై దాడులు చేసి స్లీపర్ సెల్ మాడ్యూల్‌ను ఛేదించింది. ఈ సమయంలో, పెద్ద మొత్తంలో అభ్యంతరకరమైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

జమ్మూ కాశ్మీర్‌లోని పెహల్గామ్ ఉగ్రవాద దాడిని భారత ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంది. ఉగ్రవాదులు, వారి మద్దతుదారులపై పోరు తీవ్రమైంది. ఇంతలో రాష్ట్ర దర్యాప్తు సంస్థ పోలీసులు ఒక పెద్ద విజయాన్ని సాధించారు. దక్షిణ కాశ్మీర్‌లో 20 చోట్ల దాడులు చేసి పోలీసులు స్లీపర్ సెల్ మాడ్యూల్‌ను ఛేదించారు. ఈ సమయంలో పెద్ద మొత్తంలో అనుమానిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, కొంతమంది అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

కాశ్మీర్‌లో పనిచేస్తున్న ఉగ్రవాద సహచరులు, గ్రౌండ్ వర్కర్లపై జమ్మూ కాశ్మీర్ పోలీసులు నిఘా ఉంచారని రాష్ట్ర దర్యాప్తు సంస్థ (%బాxూ%) ఒక ప్రకటనలో తెలిపింది. కాశ్మీర్‌లోని అనేక స్లీపర్ సెల్‌లు పాకిస్తాన్‌లో కూర్చున్న వారి మాస్టర్‌లతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉన్నాయని అనుమానిస్తున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ మొదలైన మెసేజింగ్ యాప్‌ల ద్వారా భద్రతా దళాలకు చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యమైన ఇన్‌స్టాలేషన్‌ల గురించి సున్నితమైన, వ్యూహాత్మక సమాచారాన్ని అందించడంలో పాల్గొన్నాయని సాంకేతిక నిఘా వెల్లడించింది.

లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాద కమాండర్ల ఆదేశాల మేరకు ఈ ఉగ్రవాద సహచరులు ఆన్‌లైన్ రాడికల్ ప్రచారంలో కూడా పాల్గొన్నారు. ఇది జాతీయ భద్రత, సమగ్రతకు ముప్పు కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో స్లీపర్‌సెల్స్ జాడలేకుండా చేసేందుకు భారత భద్రతా దళాలు రంగంలోకి దిగాయి.

దక్షిణ కాశ్మీర్‌లోని అన్ని జిల్లాల్లో దాదాపు 20 చోట్ల దాడులు నిర్వహించినట్లు %బాxూ% తెలిపింది. ఈ దాడిలో, పెద్ద మొత్తంలో అభ్యంతరకరమైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పలువురు అనుమానితులను ప్రశ్నించడం కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ సంస్థలు ఉగ్రవాద కుట్రలో చురుగ్గా పాల్గొంటున్నాయి. భారతదేశ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను సవాలు చేయడమే కాకుండా అసంతృప్తి, ప్రజా అశాంతి, మత విద్వేషాలను రెచ్చగొట్టే లక్ష్యంతో భారత వ్యతిరేక కార్యకలాపాలను ప్రచారం చేస్తున్నాయని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఏప్రిల్ 22న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. ఉగ్రవాదుల ఈ పిరికిపంద చర్య యావత్ దేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని అందరూ డిమాండ్ చేశారు. దీని తరువాత, భారత ప్రభుత్వం పాకిస్తాన్‌పై కఠిన వైఖరి తీసుకుంది. ఆపరేషన్ సింధూర్ కింద, పాకిస్తాన్ తోపాటు %ూాఖ% పై దాడి చేసి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది.

## దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది. వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ... .

**-పహల్గాం ఘటన కేంద్ర ప్రభుత్వ వైఫల్యం.**

**-ప్రధాని నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా లు నైతిక బాధ్యత వహించాలి.**

**-సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి.**




**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. మే 11** గన్నేరువరం మండల కేంద్రంలోని ముదిరాజుల భవన్ లో సీపీఐ మండల 3వ మహాసభ చొక్కల శ్రీశైలం అధ్యక్షతన జరిగినది. మహాసభ ప్రారంభ సూచికగా ముందు ఏర్పాటు చేసిన సీపీఐ జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. మహాసభలో మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాల రిపోర్ట్ ను కాంతాల అంజి రెడ్డి గారు ప్రవేశ పెట్టారు.

మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు ఎవడుస్తున్న పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నాడని, నిరుద్యోగం పెరిగిపోయిందని, ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటలై నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, నల్ల డబ్బు వెనక్కు తీసుకరాకపోగా బడా పెట్టుబడిదారులకు అనేక రాయితీలు కల్పిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. పహల్గాం లో ఉగ్రవాదుల దాడి జరగడం దురదృష్టకరమని, బిజెపి పరిపాలన వైఫల్యం కొట్టొచ్చు నట్టు కనబడిందని అందుకు నైతిక బాధ్యత నరేంద్ర మోడీ అమిత్ షాలు వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సిపిఐ సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు పరచాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి సర్కార్ పై ఉందని, సంక్షేమ పథకాల అమల్లో అర్హులైన పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని, పూర్తి స్థాయి లో రైతులకు రుణమాఫీ చేసి భూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి కితుకు పలికారు. భారత దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలలోకి అడిగినందున గల్లీ నుండి డిల్లీ వరకు ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు రూపకల్పన చేసి భూసంస్కరణ చట్టం సమాచార హక్కు చట్టం రాజభరణాల రద్దు, గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి ప్రజా ఉపయోగకర పథకాలు తీసుకురావడానికి సిపిఐ ఎంతో కృషి చేసిందని అన్నారు. రానున్న రోజుల్లో మండలంలో పార్టీని బలోపేతం చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చెయ్యాలన్నారు. మండలంలో సిపిఐ కి ఎంతో బలముందని,ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీగా మంచి గుర్తింపు ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులుగా, ఎంపీటీసీలుగా మండలంలో గెలిచి ప్రజల కోసం పనిచేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోనగిరి మహేందర్,ప్రతినిధులు హాజరయ్యారు మండల కార్యదర్శి కాంతలా అంజిరెడ్డి సహాయ కార్యదర్శి చొక్కాల శ్రీశైలం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి లు బోయిని మల్లయ్య పిప్పల కనుకయ్య కోతి సంపత్ చెరుకు ఆంజనేయులు బోయిని తిరుపతి గాజుల లక్ష్మన్ నాగయ్య మండల నాయకులు కూన మల్లయ్య ఘర్షకుర్తి శ్రీనివాస్ బొమ్మకంటి ఆంజనేయులు రాపోలు రాజమల్లు బొమ్మకంటి సాధనందం బుర్ర శ్రీను మడికే సంతోష్ తాళ్లపల్లి సంపత్ సాధనందం తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో ఉచిత వైద్య శిబిరం పి ఎ స్సీ చైర్మన్ ఆర్కపొడి గాంధి ప్రారంభించారు





**కొండాపూర్ ఈరోజు తెలంగాణ మే 11**హైదరాబాద్, 11/05/2025 కొండాపూర్‌లోని సిఆర్ ఫౌండేషన్‌లో చంద్ర రాజేశ్వరరావు పాలీ క్లినిక్ %ు% రోటరీ ప్రోలిఫిక్స్ డయాగ్నస్టిక్ సెంటర్, జయంతి హాస్పిటల్స్ మరియు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరం సమీపంలోని తక్కువ ఆదాయ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 300 మంది రోగులకు, వృద్ధాశ్రమ వాసులకు ఉచిత రోగనిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. నిష్ణాతులైన వైద్యులు ఉచిత సంప్రదింపులు జరిపి వారికి తగిన వైద్య సలహాలందించడం జరిగింది. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ ప్రారంభించారు, ఆయన సభలో ప్రసంగిస్తూ సి ఆర్ ఫౌండేషన్ సామాజిక సేవలను కొనియాడారు. వైద్యులు మరియు నిర్వాహకుల నిస్వార్థ సేవను ప్రశంసించారు. పేదలకు ఆరోగ్య సంరక్షణ అందించడంలో ఇటువంటి చొరవల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మరియు వైద్య నిపుణుల అంకితభావం మరియు కరుణను గుర్తించారు. సమాజంలో చురుకుగా ఉండాలని చెప్పారు. జీవనశైలి సంబంధిత వ్యాధుల పెరుగుతున్న ప్రాబల్యాన్ని ఎత్తిచూపుతూ, అవగాహన మరియు నివారణ చర్యల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఈ శిబిరంలో చక్కెర పరీక్షలు, హిమోగ్లోబిన్ (%ఎఎ%), లిపిడ్ ప్రొఫైల్, మూత్రపిండ పనితీరు పరీక్షలు మరియు పల్మనరీ ఫంక్షన్ పరీక్షలు వంటి ఉచిత రక్త పరీక్షలు అందించబడ్డాయి. రోగులు జనరల్ మెడిసిన్, గైనకాలజీ, దంత సంరక్షణ, ఆర్థోపెడిక్స్, కార్డియాలజీ, ఆప్తాల్మాలజీ, , ఈ ఎన్ టి కంటి సంరక్షణ, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు హెూమియోపతి నిపుణుల నుండి సంప్రదింపులు పొందారు. సి ఆర్ ఫౌండేషన్ గౌరవ ఛైర్మన్ డాక్టర్ కె. నారాయణ, జనరల్ సెక్రటరీ మరియు మాజీ ఎంఎల్ఏ పల్లా వెంకట్ రెడ్డి, కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ పి జే చంద్ర శేఖర్ రావు, సి ఆర్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ రజని, సి ఆర్ పాలీ క్లినిక్ సలహాదారు మరియు (ఛైర్మన్, %×ఖీజూ×%). , డాక్టర్ బి. రంగారెడ్డి బీ%జూా% విజయ లక్ష్మి, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ అధ్యక్షులు డాక్టర్ టి. సురేష్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర (కార్డియాలజిస్ట్, జయంతి హాస్పిటల్స్), సి ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కంభంపాటి అజయ్ మరియు హెూమ్ ఫర్ ఏజ్డ్, ఎన్ ఆర్ ఆర్ రీసెర్చ్ సెంటర్, మహిళా సేవా కేంద్రం సభ్యులుబీ కనెక్ట్ డయాగ్నోస్టిక్స్, మా ఈఎన్టి హాస్పిటల్స్ మరియు హీలియోస్ నుండి వాలంటీర్లు సహా అనేక మంది ప్రముఖ వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, డాక్టర్ శరత్ చంద్ర మరియు మియాపూర్ కార్పొరేటర్‌లను డాక్టర్ కె. నారాయణ సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని సిఆర్ ఫౌండేషన్ ట్రెజరర్ మరియు హెూమ్ ఫర్ ఏజ్డ్ డైరెక్టర్ వి చెన్న కేశవ రావు సమన్వయం చేశారు. శిబిరాన్ని విజయవంతం చేయడంలో అంకితభావంతో కృషి చేసిన వైద్యులు డాక్టర్. భరత్, డాక్టర్. అరుణ, డాక్టర్. ప్రశాంతి, డాక్టర్. అజయ్ , డాక్టర్. కేజియా, డాక్టర్. రామ రావు, వాలంటీర్లు మరియు సహాయక సంస్థలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజ సంక్షేమం పట్ల నిబద్ధతను మరియు అందరికీ అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటిస్తాయి. మరిన్ని వివరాల కోసం, సంప్రదించండి: డాక్టర్ రజని – డైరెక్టర్ సిఆర్ పాలీ క్లినిక్ 94909 52228.

## రాంబన్‌లోని బాగ్లిహార్ డ్యామ్‌లో ఒక గేటు ఎత్తి నీటి విడుదల! ఎందుకంటే..?

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందనే కారణంతో భారత ప్రభుత్వం బాగ్లిహార్ జలవిద్యుత్ ప్రాజెక్టు గేట్లు మూసివేసింది. అయితే, జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షపాతం కారణంగా వరదల ముప్పును దృష్టిలో ఉంచుకొని ఒక గేటు తెరిచి నీటిని విడుదల చేశారు. %భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం రాంబన్‌లోని చీనాబ్ నదిపై నిర్మించిన బాగ్లిహార్ జలవిద్యుత్ ప్రాజెక్టు గేట్లు కొన్ని రోజుల క్రితం మూసివేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందనే కారణంతో పాకిస్థాన్‌పై తీసుకున్న చర్యల్లో భాగంగా ఈ డ్యామ్ గేట్లు మూసివేశారు. కానీ, తాజాగా ఆ డ్యామ్‌లో ఒక గేటు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో భారీ వర్షపాతం కారణంగా డ్యామ్ నిండే అవకాశం ఉండటం, దీని వలన ఈ ప్రాంతంలో వరదలు సంభవించే ప్రమాదం ఉండటంతో నీటి విడుదలకు నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత 1960 సింధు జల ఒప్పందాన్ని భారతదేశం నిలిపివేసిన విషయం తెలిసిందే.



పరిమిత పరిమాణంలో నీరు దిగువకు ప్రవహిస్తున్నప్పటికీ, బాగ్లిహార్ జలవిద్యుత్ ప్రాజెక్టు గేట్లు మూసివేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన తరువాత, సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారతదేశం ప్రకటించిన కొన్ని రోజుల తర్వాత ఇది జరిగింది. చీనాబ్ నదిపై ఉన్న కీలకమైన జలవిద్యుత్ ప్రాజెక్టు అయిన బాగ్లిహార్ డ్యామ్, సింధు జలాల ఒప్పంద చట్రం ప్రకారం భారత్, పాకిస్తాన్ మధ్య గతంలో వివాదాలకు కేంద్రంగా ఉంది. ఈ చర్యకు జమ్మూ కశ్మీర్ నివాసితుల నుండి బలమైన మద్దతు లభించింది. వారు పాకిస్తాన్ చర్యలను ఖండించారు.

నిరంతరం రెచ్చగొట్టడం యుద్ధానికి దారితీస్తుందని హెచ్చరించారు. పహల్గామ్ దాడి తర్వాత, సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్తాన్‌పై భారత్ గట్టి ప్రతిఘటన చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 23 (బుధవారం)న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (%జజూ%) సమావేశంలో పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి విశ్వసనీయంగా, తిరిగి మార్చలేని విధంగా మద్దతు ఇవ్వడం మానేసి, ఇంటిగ్రేటెడ్ అట్టారి చెక్ పోస్ట్‌ను మూసివేసే వరకు 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

## ఎడిటోరియల్

# రుణభారంతో రణ కుతంత్రమా?

ఇప్పటికే పీకల లోతు అప్పుల్లో (%అఎనవవ్%)కూరుకుపోయిన పాకిస్థాన్ మన దేశంతో యుద్ధానికి కాలుదువ్వుతుండడం ఏమాత్రం ప్రయోజనం కలిగించదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్గతంగా బలూచిస్థాన్ తిరుగుబాటు సంఘర్షణలు గత కొన్నేళ్లుగా కొనసాగుతున్నా నివారించలేని నిస్సహాయ స్థితిలో పాక్ కొట్టుమిట్టాడుతోంది. దీనికి తోడు పుండు మీద కారం జల్లినట్టు ఆర్థిక కుంగుబాటు పాక్‌ను పట్టిపీడిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక విశ్లేషణ ప్రకారం యుద్ధాన్ని భరించే పరిస్థితి పాక్‌కు ఏమాత్రం లేదు. ఈ నేపథ్యంలో భారత్‌తో యుద్ధం సాగించడానికి రణతంత్రం రూపొందించడం చేతకాని తనమే. అనేక నిత్యావసరాల కోసం ఇతర దేశాలపై పాకిస్థాన్ ఆధారపడుతోంది. దివాలా స్థితిలో ఉన్న పాక్‌ను చైనా, సౌదీ అరేబియా, ఖతార్‌తోపాటు ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ (ఐఎంఎఫ్) లే ఆర్థికంగా ఆదుకొంటూ వస్తున్నాయి.2024 డిసెంబర్ నాటికి పాకిస్థాన్ అప్పు 131 బిలియన్ డాలర్లు కాగా, మళ్లీ ఇప్పుడు కొత్త రుణం కోసం అంతర్జాతీయ ద్రవ్యనిధి ముందు మోకరిల్లవలసి వచ్చింది. దీంతో ఐఎంఎఫ్ 100 కోట్ల డాలర్ల రుణాన్ని పాకిస్థాన్‌కు మంజూరు చేసింది. పాక్‌కు ఐఎంఎఫ్ అందించే 700 కోట్ల డాలర్ల రుణ ప్యాకేజీలో ఇదో భాగం. ఈ మొత్తం రుణాన్ని మూడేళ్లలో ఐఎంఎఫ్ అందిస్తుంది. రుణవాయిదాల వినియోగాన్ని ఆరు నెలల కోసారి సమీక్షిస్తూ ఏడు వాయిదాల్లో మొత్తం రుణాన్ని అందజేస్తామని ఐఎంఎఫ్ పేర్కొంది. తొలి వాయిదాగా గతంలోనే 100 కోట్ల డాలర్లు అందజేసింది. ఈ రుణం మంజూరు చేస్తే ప్రధానంగా ఉగ్రవాద కార్యకలాపాలకే పాక్ వెచ్చిస్తుందని భారత్ అభ్యంతరం లేవదీసినా ప్రస్తుత నిబంధనల ప్రకారం ఐఎంఎఫ్ రుణం మంజూరు చేయకతప్పలేదు. దీని వెనుక అగ్రరాజ్యాల సిఫారసు కూడా ఉన్నట్టు తెలుస్తోంది.పాక్‌కు అంతర్జాతీయ ద్రవ్యనిధి సాయం అందించడంపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పూంచ్, రాజౌరి, ఉరి వంటి చాలా ప్రాంతాలను ఛిన్నాభిన్నం చేయడానికి పాక్ దూసుకు వస్తుంటే ఆ దేశానికి ఐఎంఎఫ్ అత్యవసర సాయం ఎలా అందిందని నిలదీస్తున్నారు. ఒక వైపు పాక్‌కు పరోక్షంగా సాయం అందిస్తూ భారత్ పాక్ ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని అంతర్జాతీయ సమాజం ఎలా చెబుతుందో అర్థం కావట్లేదని ఒమర్ విమర్శించడం గమనార్హం. 1958 నుంచి 24 సార్లు పాక్‌కు ఐఎంఎఫ్ రుణం అందింది. అయితే ఈ నిధులను పాక్ సంస్కరణలకు ఖర్చుచేస్తున్న ఉదంతాలు బహు స్వల్పం. తెచ్చుకుంటున్న రుణాలన్నీ తిరిగి పాత రుణాల బకాయిల చెల్లింపులకే సరిపోతోందని పాకిస్థాన్ ఆర్థికవేత్త కైసెర్ బెంగాలీ వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది.ఏ దేశమైనా తాను పొందిన రుణాలను ఆర్థిక బలోపేతం కోసం ఖర్చు చేయడానికే ప్రాధాన్యం ఇస్తుంది. కానీ దీనికి భిన్నంగా పాకిస్థాన్ తన రుణాలను రక్షణ వ్యవస్థకు, ఎదురైన సంఘర్షణలకే వినియోగించడం చేస్తోంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (ఎస్ఐపిఆర్ఐ) నివేదిక ప్రకారం పాకిస్థాన్ 10 బిలియన్ డాలర్లు లేదా తన జిడిపిలో 2.6 శాతం రక్షణ వ్యవస్థకే 2024లో ఖర్చు పెట్టింది. బయట నుంచి తెచ్చిన రుణం 130 బిలియన్ డాలర్లు దాటినప్పటికీ ఈ డబ్బంతా ఆర్మీ తన అవసరాలకే ఖర్చు చేస్తోంది. ఇంతటితో ఆగిపోలేదు. రక్షణ వ్యయం మరో 18% పెంచడానికి ఈ ఏడాది ప్రతిపాదించింది. మరో ముఖ్య విషయం పన్నులు వసూలు చేసిన ప్రతి పాకిస్థానీకి రూ. 100 వస్తుండగా, వాణిజ్యం, దిగుమతుల వ్యాపారాలు కేవలం 60 పైసలే చెల్లిస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే పాకిస్థాన్ మిలిటరీ జనరల్స్, రాజకీయ నాయకులు దేశాన్ని దోచుకుతింటున్నారన్న ఆరోపణలు తీవ్రంగా ఉంటున్నాయి.పాక్‌కు అంతర్జాతీయ రుణ సంస్థలు రుణం ఇవ్వడానికి విముఖత చూపిస్తే తుపాకీలతో చర్చలు సాగిస్తామని బెదిరిస్తూ అణుబ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడడం పరిపాటి అవుతోంది. పాక్‌లో విదేశీ మారక ద్రవ్య నిల్వలు కేవలం 15 బిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇవి మూడు నెలల దిగుమతులకు మాత్రమే సరిపోతాయి. ఈ పరిస్థితుల్లో యుద్ధానికి అదనంగా ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలంటే పాకిస్థాన్‌కు తలకు మించిన భారం అవుతుంది. పైగా ఆర్థికంగా ఆదుకోవడానికి ఇప్పుడు ఎవరూ ముందుకు వచ్చే పపరిస్థితి కనిపించడం లేదు. భారత్ పాక్ యుద్ధంలో తాము జోక్యం చేసుకోలేమని అమెరికా దూరమైంది. చైనా మాత్రం ఎటూ తేల్చకుండా చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తామని చెబుతోంది. అయినా పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులకు పాల్పడుతోంది. భారత్‌తో ఉద్రిక్తతలు పెంచుకుంటోంది.ఈ పరిస్థితుల్లో ఆ దేశంలో ఇంధన కొరత తీవ్రంగా ఉంది. రాజధాని నగరమైన ఇస్లామాబాద్‌లో రెండు రోజుల పాటు పెట్రోలు బంక్‌లను మూసివేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతున్న పాకిస్థాన్‌ను, భారత్‌తో కొనసాగుతున్న ఉద్రిక్త వాతావరణం మరింత కుదేలు చేస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. యుద్ధం మరింత తీవ్రమైతే నిత్యావసరాల కొనుగోలుకు కావలసిన ఆర్థిక వనరులు పాక్ వద్ద ఉండవని ఆందోళన చెందుతున్నారు. పాక్ సరిహద్దుల్లోని సైనికులకు సరైన ఆహారం అందడం లేదు. ఈ నేపథ్యంలో 14 రోజుల పాటు యుద్ధం కొనసాగిస్తే భారత్ అయినా పాక్ అయినా సరే రూ. 2.50 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుందని నిపుణులు అంచనాగా చెబుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితి ఎవరికైనా తీరని నష్టమే.


# ఇకనైనా పాక్ కళ్లు తెరిచేనా?



పహల్గాంలో భారత మహిళల సిందూరాన్ని నేలరాల్చిన పాక్ ముష్కరుల స్థావరాలపై భారత సైనిక, వైమానిక, రక్షణ దళాలు క్షిపణులతో అగ్నివర్షం కురిపించాయి. ఉగ్రవాదంపై ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' పేరిట జరిపిన మహోగ్ర దాడిలో పాకిస్థాన్‌గడ్డపై ఇష్టారాజ్యంగా నడుపుతున్న ఉగ్రవాద శిక్షణా స్థావరాలు సమూలంగా బూడిద కుప్పలుగా మారాయి. లక్ష్యాలను ఛేదించడం లో, శత్రుస్థావరాలను నేలమట్టం చేయడంలో మన సైనిక దళాల పాటవానికి 'సిందూర్' నిలువుటద్దం పడుతున్నది. ఒకేసారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఇండియా గురిపెట్టి గట్టిగా చావుదెబ్బ కొట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ భూభాగం, ఆక్రమిత కశ్మీర్లోని అనేక ఉగ్రవాద శిబిరాలు ధ్వంసమైనట్టు వీడియో సహిత వార్తా కథనాలు వెలువడుతున్నాయి. రక్షణ నిబంధనల రీత్యా ఇంకా పూర్తి సమాచారం బయటికి రానప్పటికీ ఉగ్రవాద మూలాలను తుదముట్టించే లక్ష్యంతో ఇవి జరిగాయనేది అధికారిక సమాచారం. భారత రక్షణ దళాలు మొత్తం తొమ్మిది లక్ష్యాలను ఎంచుకోగా అందులో ఐదు పాక్ భూభాగంలో, మిగిలిన నాలుగు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్నాయి. ఉగ్రదాడులకు పథకాలు వేసే, ఆ దాడులను నిర్దేశించే ప్రదేశాలే లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించినట్టు రక్షణశాఖ వెల్లడించడం విశేషం. అక్కడి ప్రజలకు, ఆస్తులకు నష్టం జరగకుండా మన సైన్యం మానవత్వాన్ని చాటిచెప్పింది. మన లక్ష్యం ఉగ్రవాద మూకల రహస్య స్థావరాలను ధ్వంసం చేయడం. అందుకే భారత వైమానిక దళం ప్రధానంగా లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థల స్థావరాలను లక్ష్యంగా క్షిపణుల వర్షం కురిపించింది. మొత్తం 24 ప్రకంపనలు సంభవించినట్టు పాక్ అధికారికంగా వెల్లడించింది.

అంతేకాకుండా తొలి వార్తల్లో 26 మంది మరణించినట్టు ప్రకటించింది. తమ వాళ్లు 14 మంది భారత్ దాడుల్లో మరణించినట్టు జైషే మహమ్మద్ చీఫ్ మసూద్ అజర్ ప్రకటించడం గమనార్హం. తన భూ భాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు సురక్షిత స్థావరంగా మార్చిన పాక్ స్పందన 'తేలుకుట్టిన దొంగల' తరహాలో ఉన్నది. ఆత్మరక్షణ కోసం స్పందించే హక్కుతనకున్నదని, తగిన సమయంలో దానిని ఉపయోగిస్తామని పాక్ ప్రభుత్వం చెప్పడం కేవలం మేకపోతు గాంభీర్యం తప్ప మరోటి కాదు. ఈ దాడుల విపత్తును ఒక రకంగా పాకిస్థాన్ తనంతట తానుగా కొనితెచ్చుకున్నదే. మతోన్మాద ఉగ్రమూకలను పెంచి పోషించి, భారత్‌పై పాక్ మొదలుపెట్టిన పరోక్ష యుద్ధం ఇప్పుడు తుది ఘట్టానికి చేరుకున్నది. ఇకనైనా తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పని సమయం వచ్చింది. భారత్ రక్తమోడుతుంటే రాక్షసానందం పొందిన పాక్ సైనిక నాయకత్వం పరిహారం చెల్లించుకునే రోజు రానే వచ్చింది.ఈ ఉగ్రవాదాన్ని పెంచి పోషించినందుకు పాక్ అంతర్జాతీయంగా ఏకాకి అయింది. పాకిస్థాన్ విజ్ఞప్తి మేరకు రెండు రోజుల కిందట జరిగిన ఐక్యరాజ్య భద్రతా మండలి సమావేశం కూడా పాకిస్తాన్‌ను ఘాటుగా చివాట్లు పెట్టింది. అందుకే ఈ విషయంలో ఎలాంటి తీర్మానం చేయకుండానే ముగిసింది. పైగా కశ్మీర్ సమస్యను లేవనెత్తేందుకు పాక్ జరిపిన ప్రయత్నాలు పేలవంగా తేలిపోవడమూ కూడా పొరుగు దేశ వైఫల్యాన్ని సూచిస్తున్నది. ఉగ్రవాదం అనే విషపు మొక్కను తన పెరడులో పెంచి పోషించిన పాకిస్తాన్ ప్రపంచం ముందు తలదించుకుని దోషిగా నిలబడింది. పహల్గాంలో అమానుషమైన రీతిలో అమాయకులను చంపిన దుర్మార్గులు పాక్‌లోని తమ సూత్రధారులతో ఎప్పటికప్పుడు రహస్య సంప్రదింపులు జరిపినట్టు రుజువులు కూడా దొరికాయని భారత విదేశాంగ శాఖ తాజాగా ధ్రువీకరించింది. భారత్ జరిపిన దాడులకు ఇంతకన్నా బలమైన హేతువు ఇంకేం కావాలి? ఇకనైనా పాక్ పశ్చాత్తాపం ప్రకటించి తన తప్పులు సరిదిద్దుకోవాలి లేదా ఫలితాలు మరింత దారుణంగా ఉంటాయి.

# సమాజాభివృద్ధిలో సాంకేతికత కీలకం



పోఖ్రాన్‌లో 1998లో జయప్రదంగా జరిపిన అణు పరీక్షలు నిర్వహించిన మే 11వ తేదీనే ప్రతి సంవత్సరం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సూచనలతో మన దేశంలో 'జాతీయ సాంకేతికత దినోత్సవం (నేషనల్ టెక్నాలజీ డే) గా జరుపుకుంటారు. ఆదిమానవుడి నుంచి నేటి ఆధునిక మానవుడుగా అభివృద్ధి చెందటానికి ప్రధాన కారణం 'చదువు'. పూర్వకాలంలో ముఖ్యంగా మన దేశంలో చదువు కొందరికి మాత్రమే అందుబాటులో ఉండే పరిస్థితి. ముఖ్యంగా జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే, అంబేద్కర్ వంటి ఎందరో సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ముఖ్యంగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు ద్వారా అందరికీ కనీసం పదవ తరగతి వరకూ చదువుకునే అవకాశం లభించింది.అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాల పూర్తి అవుతున్నా అందరికీ సమానమైన, నాణ్యమైన ఉన్నత, సాంకేతిక విద్య అందరికీ అందుబాటులో లేదు అనే విషయాన్ని మరువకూడదు. ఇక ఏమిటి, ఎందుకు, ఎలా? అనే ప్రశ్నలు ఉద్భవించడం ద్వారానే నేడు ఈ సమాజం ఇంత అందంగా, ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా మారింది అని గ్రహించాలి. ముఖ్యంగా దేశంలో చదువు ద్వారానే సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను దూరం చేయడం జరుగుతున్నది. కుల మత వర్గ లింగ వివక్షలు అణచివేతకు చదువు సాధనంగా మారింది. అయినప్పటికీ నేటికీ వివిధ రకాల రాజకీయ, ఆర్థిక, సామాజిక, వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయి అనే విషయాన్ని మరువకూడదు. ప్రపంచ వ్యాప్తంగా పారిశ్రామిక విప్లవం సంభవించిన తరువాత అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి.ప్రజల్లో సామాజిక, రాజకీయ, ఆర్థిక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉన్నత చదువులు, పరిశోధనలు ఊపందుకున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం, మెడిసిన్ పరిశోధనలు, అంతరిక్ష పరిశోధన వంటివి రోజురోజుకు కొత్తపుంతలు తొక్కుతున్నాయి. ముఖ్యంగా దేశంలో స్వాతంత్ర్యం అనంతరం వ్యవసాయ, పారిశ్రామిక, అంతరిక్ష, అణుశక్తి, మెడిసిన్ వంటి రంగాల్లో అభివృద్ధి, పరిశోధనలు పుంజుకున్నాయి. హరిత విప్లవంద్వారా ఆహార ఉత్పత్తులు పెరిగాయి. నూతన సాంకేతికతను ఉపయోగించి అనేక నిర్మాణాలు, డ్యాంలు, భవనాలు, ఆనకట్టలు, రైల్వేలైన్లు ముఖ్యంగా ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్ లో పర్వతాలు మధ్య నిర్మించిన అతి ఎత్తైనా రైల్వే వంతెన, అలాగే రామేశ్వరంలో సముద్రంలో నిర్మించిన వంతెన భారతీయ సాంకేతికతలో సాధించిన అద్భుతమైన విజయాలుగా చెప్పుకోవచ్చు.లాగే ఇటీవల కాలంలో ప్రపంచాన్ని వణికించిన 'కరోనా వైరస్' నియంత్రణకు మన దేశంలో అతి తక్కువ సమయంలో కనుగొన్న 'వ్యాక్సిన్' భారతదేశం మెడిసిన్ రంగంలో సాధించిన మరో అద్భుతమైన విజయంగా చెప్పవచ్చు. ఇక అంతరిక్షంలో 'ఇస్రో' చరిత్ర సృష్టిస్తుంది. చంద్రయాన్, ఆదిత్య వంటి ప్రాజెక్టులు విజయ దుందుభి మోగిస్తున్నాయి. అంతేకాకుండా ఇతర దేశాల రాకెట్లు కూడా మన దేశంలో నుంచే ప్రయోగిస్తూ విదేశీ మారకద్రవ్యం ఆర్జించడం జరుగుతున్నది. అయితే ఇటీవల పాలకులు విద్యా రంగాన్ని ప్రైవేటీకరణ, చరిత్రను తిరగరాసే ప్రయత్నాలు, విద్యా రంగంలో కాషాయీకరణ, మతక్రతువులు, కుంభమేళా వంటి విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో ఆందోళన కలిగిస్తోంది.అలాగే ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ నియామకాల్లో మత సంబంధమైన వ్యక్తులను నియమించడం జరుగుతున్నది. నిష్ణాతులైన, నిపుణులైన అధ్యాపకులను 21వ శతాబ్దానికి అవసరమైన విద్య, వైజ్ఞానిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సిలబస్ ప్రవేశపెట్టాలి. పరిశోధనలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలి. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. మౌలిక సదుపాయాలు, గ్రంథాలయాలు, లేబరేటరీ వంటి సదుపాయాలు అన్ని పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేయాలి. ఖాళీగాఉన్న పోస్టులను, అధ్యాపకులను వెంటనే నియమించాలి. మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు పెంచే సిలబస్, విధానాలు విడనాడాలి. త్వరలో దేశం నుంచి 'నోబెల్ బహుమతి' అందుకునే విధంగా పరిశోధకులు మారాలి.పరిశోధనలు, పేటెంట్ రైట్స్ సాధించాలి. అనేక శతాబ్దాలుగా, భారతదేశంలో ఉన్న అనేక వివక్షలు కనుమరుగు అవడానికి కారణం చదువు, సాంకేతిక పరిజ్ఞానం. ఈ రోజు మన దేశం నుంచే లక్షల మంది 'సాఫ్ట్ వేర్' ఇంజినర్లు విదేశాల్లో అనేక అద్భుతమైన విజయాలు సాధిస్తున్నారు. సుందర్ పిచాయ్ వంటి ఎందరో అంతర్జాతీయ సంస్థలకు సిఇఓలుగా పని చేయడం జరుగుతున్నది. సునీత విలియమ్స్ వ్యోమగామి దేశమూలాలకు చెందిన వారే అని గ్రహించాలి. ఇటీవల కాలంలో దేశంలో తిరోగమన విధానాలు అమలులోకి వస్తున్నాయి. ఈ విషయాలు ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ ప్రమేయం పెరుగుతుంది. యుజిసి, అనేక కేంద్ర విశ్వవిద్యాలయాల్లో రాజకీయ, మతపరమైన అంశాలు పెరుగుతున్నాయి. ఇటువంటి ధోరణులు శ్రేయోస్కరం కాదు. ఆరు అంగుళాల సెల్ ఫోన్‌తో మొత్తం ప్రపంచం అంతా మన చేతుల్లోనే ఉంటుంది.టివి, కంప్యూటర్, లాప్‌టాప్, టాబ్లెట్ వంటి అనేక పనిముట్లు, గాడ్జెట్లు అందుబాటులోకి రావడం మానవ జీవితంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. సౌకర్యవంతమైన జీవితం లభిస్తుంది అంటే కారణం సాంకేతికత. మన దేశంలో దాదాపు జనాభాకు అనుగుణంగా సెల్ ఫోన్లు ఉన్నాయి అంటే అతిశయోక్తికాదు. ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్నింటా డిజిటల్ రూపం సంతరించుకొంది. ఫోన్ పే, గూగుల్ పే వంటి ఆర్థిక లావాదేవీలు పుంజుకున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలు, అమేజాన్, ఫ్లిప్ కార్ట్ వంటి సంస్థలు ద్వారా ఇంటి వద్ద నుండే అనేక సౌకర్యాలు లభిస్తున్నాయి అంటే కారణం సాంకేతికత అనే విషయాన్ని మరువకూడదు. వైద్య రంగంలో రోబెటిక్స్ పాత్ర పెరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యంగా భారత్‌లో అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందరికీ అందించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. దేశంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో అందరూ, సమానంగా అభివృద్ధి సాధించాలంటే అందరికీ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

# పిల్లలతో ప్రయాణమా..?

ప్రయాణమంటేనే సహజంగా అలసట, ఒత్తిడి ఉంటాయి. అసౌకర్యం కూడా ఉండే తీరుతాయి. మరి అలాంటి ప్రయాణంలో పెద్దలే మంచాన పడతారు. ఆ ప్రయాణాన్ని చిన్న పిల్లలతో చేయాల్సి వస్తే చాలా జాగ్రత్తలు అవసరం. మాట వింటూ, చెప్తే అర్థం చేసుకునే పిల్లలైతే చెప్పినట్టు వింటారు. పిల్లలతో అనవసరమైన ఒత్తిడి ఎందుకు అనుకుని ఇష్టమైన ప్రదేశాలకు ప్రయాణాన్ని మానుకుంటే జీవితంలో ఎంతో కోల్పోయినట్లే. పిల్లలు మారాం చేస్తారని, రోగాలబారిన పడతారని వెనకడుగు వేస్తే అంతే సంగతులు. వారు ప్రయాణంలో తోడుంటే నవ్వులతో పాటు ఆనందాల జ్ఞాపకాలను కూడా మూటగట్టుకోవచ్చు. కాబట్టి వారితో ప్రయాణం మానేయాలన్న ఆలోచన రానివ్వకపోవడం మంచింది. అలాగని వారితో ప్రయాణం చేయడం అంత సులభం కూడాకాదు. అటువంటి సందరాలేలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.



**కెమెరా ఇవ్వండి :**

ఊహ తెలిసిన పిల్లలైతే సమాజం మీద, ప్రయాణం మీద ఎంతోకొంత అవగాహన ఉంటుంది. అలాంటప్పుడు ఈ చిట్కా బాగా పని చేస్తుంది. పిల్లలకు కెమెరాలు ఇవ్వడానికి ప్రయత్నించండి. చుట్టుపక్కలనున్న ప్రదేశాల్లో వారికి నచ్చినవి అందులో బంధించమని వారిని ప్రోత్సహించండి. వారిని ఆకర్షించే వస్తువులపై మీరు ఓ కన్నేయండి. వాళ్ళ ఎత్తుల్లోంచి, వారిని ఆకర్షించే ఫొటోలు చూసిన తరువాత మీరు ఆశ్చర్యపోవచ్చు కూడా. జంతువులు, చెట్లు, రోడ్లు, ప్రక ృతి వంటివి వాటిని వాళ్ల చూపు ద్వారా ఎలా ఉందో గమనించి వీలైతే సలహాలు, సూచనలు ఇవ్వండి. అవెలా ఉన్నాయో చెప్పి వారిని ప్రోత్సహించండి.

**అసౌకర్యం అనిపించినా**

పిల్లలతో ప్రయాణమంటే చాలా ఓపిక, సహనం అవసరం. పిల్లలను కొత్త ప్రదేశాలకు తీసుకెళ్తే అక్కడ వారిని ఆకర్షించేవి చాలా ఉంటాయి. వాళ్లకు ఏదైనా నచ్చితే అంత తొందరగా విడిచిపెట్టరు. ఎయిర్‌పోర్ట్, బస్టాండులు, రైల్వే స్టేషన్లలో పిల్లలను ఆకర్షించేందుకు మరింత అందంగా ముస్తాబు చేసి పెడతారు. పర్యాటక ప్రదేశాల్లో అయితే చెప్పనక్కర్లేదు. అలాంటప్పుడు వాళ్లపై అరవకుండా అర్థమయ్యేలా వివరించాలి. ఆయా ప్రాంతాల్లో ఏదైనా నచ్చినట్లు అనిపిస్తే అక్కడ కాసేపు ఉండగలగాలి. పిల్లలు నచ్చిన వాటితో సమయాన్ని గడుపుతున్నప్పుడు మీరు వారిని ఇబ్బంది పెట్టడం సరికాదు. మీకు కొంత అసౌకర్యంగా అనిపించినా, వారు నచ్చినట్టు ఉండేలా మీరు చేయగలగాలి.

**వాతావరణ మార్పులు**

ఒక్కో జిల్లాకు ఒక్కో వాతావరణం ఉంటుంది. అలాంటిది రాష్ట్రాలు, బార్డర్లు దాటి పోతే అక్కడ ఎలాంటి వాతావరణం ఉంటుందో ముందే ఊహించలేం. అందుకే వాతావరణ మార్పులకు సిద్ధంగా ఉండాలి. వాతావరణ మార్పులు పిల్లల ఆరోగ్యంపై కచ్చితంగా పడతాయి. అందుకే, పిల్లల ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దాంతో, మీ పిల్లలు కొత్త ప్రదేశంలో కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటారు. పిల్లలకు వేసే దుస్తుల విషయంలో అశ్రద్ధ వహించడం మంచిది కాదు.



**మెడిసిన్స్ మర్చిపోవద్దు**

ప్రయాణంలో మీ పిల్లల ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు వచ్చినా జాగ్రత్త పడాలి. సరిగ్గా తినకపోయినా, సాధారణంగా ఉండకపోయినా, ఎందుకు అలా ఉంటున్నారో తెలుసుకోండి. వీలైతే ప్రయాణానికి ముందు పిల్లల డాక్టర్‌ని సంప్రదించి మందులు తీసుకెళ్లండి. ఎందుకైనా మంచిది, మీతో పాటు ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి పట్టుకెళ్ళడం మర్చిపోకండి.

**మొబైల్ యాప్‌లు**

ప్రయాణంలో యాప్‌లు చాలా అవసరం అవుతాయి. లొకేషన్ దగ్గర్నుంచి,ఫుడ్ వరకు అన్ని ఏర్పాట్లు, వసతులు యాప్‌లలో దొరుకుతున్నాయి. పిల్లల కోసం ప్రత్యేకించి బొమ్మలు తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ మీ పిల్లలు మిమ్మల్ని అసౌకర్యానికి గురి చేస్తుంటే గేమ్ యాప్ ఓపెన్ చేసి వారి చేతికి మొబైల్ ఇచ్చేయండి. పిల్లలు రంగులు వేసే పుస్తకాలను కూడా మీరు పట్టుకెళ్ళవచ్చు.



## సముద్రమట్టం.. సమాన ప్రాంతం



చుట్టూ సముద్రం.. కనుచూపు మేర నీరు.. మేఘాలను తాకే అలలు.. అందమైన ద్వీపం. ఇన్ని ఆనందాల నడుమ కొన్ని అనివార్యాలు కూడా ఉంటాయి. కిరిబటి సముద్ర తీర ప్రాంతంలో ఉన్న ఒక పట్టణం. పసిఫిక్ మహా సముద్రానికి మధ్యలో 33 సముద్ర దీవులు, పగడపు దిబ్బలు కలిగిన అదుతే దీవి.ఆకాశం నుంచి మొదలు నేలపై ఉన్న సముద్రపు నీళ్లు కూడా నీలిరంగు వర?ంలో ఉంటాయి. మధ్యన ఆకుపచ్చ అందాలతో చెట్లు ఏదో పెయింటింగ్ వేసినంత అదుతేంగా దర్శనమిస్తాయి. 2100 నుంచి ఈ ప్రాంతంలో మనుషుల సంచరిస్తున్నాయి. ఇక్కడ ప్రాణుల మనుగడ సాగుతుందని తెలుస్తుంది. సముద్రపు అంచున గోడలా ఉన్న ఈ నగరం సముద్ర అలల తాకిడికి శిథిలావస్థకు చేరుకున్నది. దాంతో అక్కడ నివాసం ఉండే జనాలు వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయారు. ఇప్పుడు అక్కడ చూడడానికి ఏమీ లేకున్నా బాగుంటుంది. ప్రక ృతి విపత్తుల వల్ల ఆ ప్రాంతం అంతా జలమయం అయి ఛిన్నాభిన్నం అయిపోయింది. అక్కడ ప్రజల శ్రమ ఫలితంగా ఆ ప్రాంతం మళ్లీ పూర్వ స్థితికి వచ్చింది. ప్రపంచంలో సూర్యుణి? మొదట ఇక్కడి వాళ్లు మాత్రమే చూడగలరు. కిరిబటి ప్రపంచంలోనే ఒక వింతైన సముద్ర దీవి. ఇప్పుడా ప్రాంతం అంతా టువాలుగా మారిపోయింది. అక్కడి ప్రభుత్వం ప్రజలకు ధైర్యాన్నిస్తూ పర్యాటకాన్ని, ఉపాధిని పెంచుతున్నది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నది. ఇవన్నీ పక్కన పెడితే ఈ ప్రాంతం సముద్ర మట్టానికి సమానంగా ఉంటుంది.

## నూటొక్క సొరంగాల అద్భుతం

ఒకవైపు నల్లమల కొండల అందాలు.. ఇంకోవైపు ఆహ్లాదకరమైన వాతావరణం. ఈ పైపై అందాలను సవాలు చేస్తూ వెలిసిన భారీ బిలం. అందులోనే ఆలయాలు. అందులోనే కోనేరులు. అంతుచిక్కని రహస్యాలు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల సమీపంలో ఉన్న గుత్తికొండ బిలం విశేషాలివి.గుత్తికొండ బిలం ప్రక ృతి అదుతేం. 101 సొరంగాలతో ఉంటుంది. ఇవి యుగాల కిందట ఏర్పడినవని చెబుతారు. వీటిలో నూటొక్క కొలనులు ఉన్నాయంటారు. గుర్తించినవి మాత్రం ఆరేడే! చీకటి గుహలో ఉన్నా.. కొలనుల్లోని నీరు స్వఛరేగా ఉండటం విశేషం. కొలను అడుగు భాగం కనిపించేంత పారదర్శకంగా నీళ్లుంటాయి. చీకటి మల్లయ్య స్వామి గుడి బిలంలోనే ఉంటుంది. కొలనులో స్నానం ఆచరించి మల్లయ్యస్వామిని దర్శించుకుంటారు భక్తులు. ఆధ్యాత్మిక యాత్ర మాత్రమే కాదు ఇది. విచిత్రమైన బిలం.. అందులో సొరంగాలు.. పర్యాటకులను ఆశ్చర్యపరుస్తాయి. కొన్ని సొరంగాలు శ్రీశైలం, అమరావతి, తిరుపతి, అహోబిలం, చేజర్లకు దారితీస్తాయని చెబుతారు. శాలివాహన రాజుల కాలంలో గుత్తికొండ బిలం బాగా వెలుగులోకి వచ్చింది. ఈ క్షేత్రాన్ని దక్షిణకాశీగా పిలిచేవారు. కొండపై అమ్మవారి ఆలయంతో పాటు భరతమాత గుడి ఉంది. పల్నాటి యుద్ధం తర్వాత బ్రహ్మనాయుడు ఈ బిలంలోనే తపస్సు చేసి దేవుడిలో ఐక్యమయ్యాడని స్థానిక కథనం. బిలంలోని ఓ సొరంగానికి బ్రహ్మనాయుడి పేరు పెట్టారు. ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశి, శివరాత్రి సందరరేగా గుత్తికొండకు భక్తులు భారీగా తరలి వస్తారు.

చేరుకునేదిలా..

గుంటూరు నుంచి పిడుగురాళ్లకు వెళ్లాలి. అక్కడి నుంచి జానపాడు, జూలకల్లు మీదుగా గుత్తికొండ బిలం (20 కి.మీ.) చేరుకోవాలి.


## పశ్చిమ కనుమల్లో ఆకుపచ్చ స్వర్గం

అడవి.. మానవ మూలాల్ని మరిచి పోకుండా దాచుకున్న మార్మిక ప్రపంచం. అందు లోకి అడుగు పెడితే.. మానవుల నుంచి మనుషులుగా మారాక.. మరిచిపోయిన ఆ ఆదిమ బంధం మళ్లీ గుర్తుకొస్తుంది. కేరళలోని వయనాడ్‌లో నాలుగు రోజులు అరణ్యవాసం చేస్తే.. ఆ అద్భుత అనుభవం మన సొంతమవుతుంది. అడవుల్లోని ఆకుపచ్చ పరవశం, ప్రక ృతి సౌందర్యం, జల గలగలలు, పక్షుల కిలకిలలు.. మలబార్ రుచులు.. మైమరపిస్తాయి. పర్యాటక ప్రియుల కోసం.. వయనాడ్ టూరిజం ఆర్గనైజేషన్ ఏటా మాన్‌సూన్ కార్నివాల్ స్ప్లాష్‌ను నిర్వహిస్తోంది. 'ఆంధ్రజ్యోతి'తో పాటు పలు పత్రికల ప్రతినిధులను అందుకు ఆహ్వానించింది. ఈ బ ృందం వయనాడ్ ప్రాంతంలోని పలు పర్యాటక ప్రదేశాలను తిలకించింది.. నగరంలో బతుకుతుంటే అడవిలో బతుకుతున్నట్లే ఉంటుంది. అదే, నిజమైన అడవిలోకి వెళితే మనలోకి మనం ప్రయాణించిన అనుభూతి కలుగుతుంది. రెండు చోట్లా మనిషి ఏకాకే..! కిక్కిరిసిన జనారణ్యంలోని ఒంటరితనానికీ, ఆకుపచ్చ అరణ్యంలోని ఏకాంతానికీ – బతకడానికీ, జీవించడానికీ ఉన్నంత వ్యత్యాసం కనిపిస్తుంది. ఒకటి.. మనల్ని మనకు కాకుండా చేస్తే, మరొకటి.. మనల్ని మనకు మళ్లీ తిరిగి అప్పగిస్తుంది. అడవి.. ఒక అరోమా థెరపీ! మానసిక ఒత్తిళ్లను కడిగేసి.. కొత్త జీవశక్తిని నింపే ప్రక ృతి చికిత్స. ఉత్తర కేరళలోని పశ్చిమ కనుమల్లో పరుచుకున్న ఆకుపచ్చ స్వర్గం 'వయనాడ్' అడవుల్లో విహరించినప్పుడు కలిగిన మధురానుభూతి ఇది. తిరువనంతపురం, అలప్పీ, కొట్టాయం, ఎర్నాకుళం వంటి దక్షిణ కేరళ ప్రాంతాలకు తెలుగువాళ్లు ఎక్కువగా వెళుతుంటారు కానీ, ఉత్తర కేరళను తక్కువ మందే సందర్శిస్తుంటారు. కర్ణాటక, తమిళనాడులకు దగ్గరగా ఉంటుంది కాబట్టి.. ఆ రాష్ట్రాలకు పర్యాటకుల తాకిడి ఎక్కువ. వయనాడ్, కోజికోడ్, మలప్పురం వంటివన్నీ ఉత్తర భాగంలోని పర్యటక ప్రదేశాలు. వీటిలో వయనాడ్ ఎంతో ప్రత్యేకమైనది. ఎటుచూసినా దట్టమైన అడవులు, కొండలు, లోయలు, నదులు, జలపాతాలు, వన్యప్రాణులు, కాఫీ, తేయాకు, మసాలా దినుసుల తోటలు, వక్క చెట్లు, ఆయుర్వేద పంచకర్మ చికిత్స కేంద్రాలు, విలాసవంతమైన రిసార్టులు.. కనువిందు చేస్తాయి. కోజికోడ్ నుంచి 76 కి.మీ. వెళితే.. ఈ ప్రాంతం వస్తుంది. కాలికట్ ఎయిర్‌పోర్టు నుంచి మూడున్నర గంటలు ప్రయాణిస్తే.. ఇక్కడికి చేరుకోవచ్చు. వయనాడ్ పర్వతాలు తమిళనాడులోని మధుమలై, కర్ణాటకలోని బందీపూర్‌ల మీదుగా విస్తరించాయి. మైసూర్, కూర్గ్, ఊటి, బెంగళూరులకు వెళ్లినప్పుడు.. వయనాడ్‌ను సందర్శించవచ్చు.

**యడక్కల్ కేవ్..** ప్రపంచ వారసత్వ సంపదల్లో ఒకటి. వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టా నుంచి పాతిక కిలోమీటర్ల దూరం. సముద్ర మట్టానికి 1200 మీటర్ల ఎత్తులో ఉంటుందీ గుహ. కొండ మీద నాలుగు పెద్ద గుండ్లతో గూడులా ఏర్పడిన ప్రక ృతి మాయాజాలం. క్రీ.పూ.ఆరువేల ఏళ్ల క్రితం గిరిజనులకు ఆవాసంగా ఉండేదని చరిత్రకారులు చెబుతున్నారు. గుహ లోపలున్న రాళ్లపై చెక్కిన కుడ్యచిత్రాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. జంతువులు, పక్షులు, చక్రాల బండ్లు, అంకెలు, అక్షరాలను రాళ్లపై పొదిగారు. తలపై కిరీటం పెట్టుకున్న ఆదివాసీ నాయకుడి చిత్రం ఉంది. ఈ గుహను 1890లో మలబార్ జిల్లాలో పనిచేసిన పోలీసు అధికారి ఎఫ్.ఫాసెట్ కనుక్కున్నారు. అప్పట్లో ఆయన ఇండియన్ యాంటిక్వరీ అనే జర్నల్‌లో పరిశోధనాత్మక కథనం రాయడంతో వెలుగులోకి వచ్చింది. పర్వతారోహకులు, చరిత్ర ఔత్సాహికులకు ఎంతో నచ్చే ప్రదేశం ఇది. అయితే గుహపైకి చేరుకోవాలంటే కాస్త ప్రయాస పడాలి. గుహపైకి వెళ్లిన తరువాత కింద కనిపించే కొండలు, పచ్చదనం మన అలసటను మాయం చేస్తాయి.

**వైతిరి..** ఇదొక పట్టణం. కొండలు, అడవులు, జలపాతాలు, రిసార్టులకు పెట్టింది పేరు. వైతిరి నుంచి మూడు కిలోమీటర్లు వెళితే.. పోకొట్ అనే నాచురల్ లేక్‌కు చేరుకోవచ్చు. ప్రశాంతమైన వాతావరణం ఉంటుందిక్కడ. బోటు ఎక్కి సరస్సులో విహరించవచ్చు. సమీపంలోని ఆక్వేరియంలో రకరకాల చేపలు చూడ ముచ్చటగా ఉంటాయి. పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక పార్క్ కూడా ఉంది. ఇక్కడి నుంచి సోచిపారా జలపాతానికీ చేరుకోవచ్చు. వైతిరి విలేజ్ స్టార్ హోటల్‌లో విడిది చేస్తే.. చుట్టుపక్కలున్న ప్రదేశాలన్నీ చుట్టేయొచ్చు. మూడు కిలోమీటర్ల నుంచి వంద కిలోమీటర్ల పరిధిలో కనీసం ఇరవై పర్యటక ప్రదేశాలను చూడొచ్చు. వైతిరి పట్టణం వయనాడ్ పర్యటనకు కేంద్రబిందువు.

**బాణాసుర డ్యామ్...** వయనాడ్ జిల్లాలోని కల్‌పెట్టాకు 21 కి.మీ. దూరంలోని బాణాసుర డ్యామ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. దీన్ని 1979లో కబినీ నది మీద నిర్మించారు. కేరళను పాలించిన మహాబలి కొడుకు బాణాసుర పేరునే డ్యామ్‌కు పెట్టారు. పచ్చని కొండల మధ్యన చీలిన పాయల్లో ఒదిగి ఉంటుందీ డ్యామ్. మట్టితో కట్టిన అతి పెద్ద డ్యామ్ ఇదే. ఆసియాలో రెండోది. డ్యామ్‌ను తిలకించిన తరువాత శ్రీ అయ్యప్ప మందిర్, శ్రీ నాథ్ మందిర్, నిరూర్ శివ మందిర్ వంటి ఆలయాలను దర్శించవచ్చు. కల్‌పెట్టా మీదుగా వెళ్లే వాళ్లు.. ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని చెంబ్రాపీక్‌కు కూడా వెళ్లొచ్చు. మెప్పడి పట్టణం నుంచి వెళితే చాలా దగ్గర. వయనాడ్ జిల్లాలోనే అత్యంత ఎత్తయిన ప్రదేశం చెంబ్రా. సముద్ర మట్టానికి సుమారు 2,100 మీటర్ల ఎత్తులో ఉంటుంది. పర్వతారోహకులు ఉత్సాహంతో వస్తుంటారిక్కడికి. మెప్పడికి సమీపంలోని మరొక పర్యాటక ప్రదేశం.. సోచిపార జలపాతం. మూడు పాయలుగా అలరించే జలపాతం పర్యాటక అనుభూతిని రెట్టింపు చేస్తుంది.



# సరి కొత్త రకం సీతాఫలంతో మంచి లాభాలు..





సీతాఫలం పండ్లు అందరికి బాగా తెలిసిన పండు. ఈ పండ్లు ఎక్కువగా గుట్ట ప్రాంతాల్లో , కొండల్లో, రోడ్ల పక్కన , పొలం గట్లలో ఉండేవి. ఈ పండ్లు కేవలం చలికాలంలో మాత్రమే వస్తాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ వచ్చాక ఈ చెట్లు పెద్దగా కనిపించడం లేదు. ఈ పంట ద్వారా కూడా ప్రస్తుతం రైతులకి మంచి లాభాలు వస్తున్నాయి. సీతాఫలం పండ్ల చెట్లల్లో రెండు కొత్త రకాలు ఉన్నాయి. ఈ రకాలని గ్రాఫ్టింగ్ ద్వారా తయారు చేశారు. ఈ రెండు రకాలని బాలానగర్, సూపర్ గోల్డ్ అని పిలుస్తున్నారు. బాలానగర్ వెరైటీ మొక్కలో చిన్న చిన్న ఆకులు ఉంటాయి. ఈ మొక్క గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కని నాటిన రెండు సంవత్సరాల తర్వాత పంట దిగుబడి వస్తుంది. ఈ మొక్క జూన్ లేదా జులై నెలలో పూతకు వస్తుంది. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కోతలు కోసుకోవచ్చు.%రెండో రకం సూపర్ గోల్డ్ రకం. ఈ మొక్క కూడా గ్రాఫ్టింగ్ పద్దతిలో సాగు చేశారు. ఈ రకం మొక్కలను నర్సరీలో ఆరు నెలలు పెంచి రైతులకి ఇస్తారు. మొక్క నాటిన తర్వాత రెండు సంవత్సరాలు రెగ్యులర్గా ట్యూనింగ్ చేయాలి. ఈ మొక్కలని ఏపుగా పెరిగేలా పెంచాలి. ఎక్కువ కొమ్మలు వస్తాయి ఈ రకం మొక్కలో. రెండు సంవత్సరాలు పూర్తి అయ్యాక ఈ చెట్ల నుంచి దిగుబడి రావడం మొదలు అవుతుంది.

రైతుల ప్రాణాలకి ముప్పుగా మారిన టమాట ధర.!%మూడో సంవత్సరం నుంచి ఈ మొక్కలకి నీటిని ఇవ్వకూడదు. ఎండాకాలంలో ఈ మొక్కలు పూర్తిగా రెస్టింగ్ మోడ్లోకి వెళ్తాయి. ఈ కాలంలో ఎక్కువగా ఆకులు రాలిపోతాయి. మే నెలలో ఆకులని కత్తరించాలి. జూన్ నెలలో వర్షాలు రావడంతో ఆకులు చిగురించి మళ్ళీ పూత రావడం మొదలు అవుతుంది. ఈ రకం చెట్లులో స్వీయ పరాగసంపర్కం జరుగుతాయి.

సూపర్ గోల్డ్ రకంలో నవంబర్ నెలలో కోతలు మొదలు అవుతాయి. జనవరి నెల ఆకరిలో కోతలు పూర్తి అవుతాయి. ఈ రెండు రకాలకు కేవలం పూత వచ్చే సమయంలో మాత్రమే నీటిని ఇవ్వాలి. ఆ తర్వాత ఈ పంటకి ఎలాంటి నిర్వహణ పనులు ఉండవు. ఈ చెట్లకి పిండి నల్లి బెడద ఎప్పుడైనా ఉంటే ఒక లీటర్ నీటిలో 5 గ్రాముల సున్నం కలిపి చెట్లకి పిచికారీ చేయాలి. ఇలా చేస్తే పిండి నల్లి పూర్తిగా తొలగిపోతుంది.

సీతాఫలం పండ్లని పొలం దగ్గరే కొనుకుంటే రైతులు కిలో 50 రూపాయలకి అమ్ముతున్నారు. వ్యాపారులు పొలం దగ్గర కొనుగోలు చేసి మార్కెట్లో ఎక్కువ ధరకి అమ్ముతున్నారు. మార్కెట్లో కిలో 100-150 రూపాయలకి అమ్ముతున్నారు. ఈ చెట్లకి కేవలం నాలుగు నెలలు నీళ్లు, ఎరువులు ఇస్తే చాలు, ఆ తర్వాత ఈ చెట్లకి నీళ్లు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఒక ఎకరంలో ఈ పండ్లను సాగు చేస్తే ఒక సీజన్లో 2-3 లక్షల లాభాలు వస్తాయి.

## మొక్కలో హార్మోన్ల ఉత్పత్తి వల్ల కలిగే లాభాలు ఏంటి.?



మనుషులు, జంతువులలో మాదిరిగానే మొక్కలలో హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మొక్కలలో కొన్ని భాగాల్లో సూక్ష్మ పరిమాణంలో తయారై ఇతర భాగాలకు ప్రయాణం చేసి మొక్క పెరుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. విత్తనం మొలకెత్తటం దగ్గర నుండి చెట్టు పుష్పించి, పిందె, కాయ అభివృద్ధి వరకు ఈ హార్మోన్ల ప్రభావం ఉంటుంది. విత్తనం తయారీ వరకు హార్మోన్లలు ఎక్కువ ప్రభావంగా ఉపయోగపడ్తాయి.

మొక్కలలో తయారయ్యే సహజ హార్మోన్లు 5 రకాలు:

1. ఆక్సిన్లు
2. జిబ్బరిన్లు
3. సైటోకైనిన్లు
4. పెరుగుదల నియంత్రించేవి
5. ఇథలీన్

1. ఆక్సిన్లు : ఇవి ముఖ్యంగా కొత్తగా విభజన చెందిన కణాల పరిమాణం పెరగడానికి ఉపయోగపడ్తాయి. మొక్కలలో సహజంగా తయారయ్యేది ఇండోల్ ఎసిటిక్ ఆమ్లం. విత్తనాలు మొలకెత్తడంలోను, చెట్టు పెరుగుదలకు, పూలు, కాయలు రాలిపోకుండా, వేర్లు పెరగడానికి తోడ్పడుతాయి.

-2023: పీజేటీఎస్ఏయూ లో ఘనంగా ముగిసిన అగ్రి యూత్ సమ్మిట్ -2023

ఆక్సిన్ల 3 రకాలు:

నాఫ్తలీన్ గ్రూపు : నాఫ్తలీన్ ఎసిటిక్ ఆమ్లం, బీటానేఫ్లాక్సీ ఎసిటిక్ ఆమ్లం, మిథైల్ ఎస్టర్ ఆఫ్ ఎన్.ఎ.ఎ.

ఫినాక్సీ గ్రూపు : 2,4 డైక్లోరో ఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం, 2,4,5 %--% ట్రెక్లోరో ఫినాక్సీ.

2. జిబ్బరిలెన్లు : మొక్క కణాలు బాగా పొడవుగా పెరగడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మొక్కలలో దాదాపు 50 రకాల జిబ్బరిన్లు తయారు అవుతాయి. ఇందులో ముఖ్యమైనది జి.ఎ-3 ఉంటుంది. మొక్కలు పొడవుగా ఎదగటానికి, విత్తనం మొలకెత్తటానికి, గింజలు లేకుండా కాయల అభివృద్ధి వీటిని వాడుతారు.

3. సైటోకైనిన్లు: ఇవి కణ విభజనకు అవసరం అవుతుంది. జియాటిన్ అనబడే సహజమైన సైటోకైనిన్ మొదటిసారిగా మొక్కజొన్న గింజలలో కనుగొన్నారు.

4. పెరుగుదల నియంత్రించే హార్మోన్లు : ఇవి ఆక్సిన్లకు వ్యతిరేకంగా పని చేస్తాయి. మొక్క పెరుగుదలను తగ్గించి త్వరగా పూత రావటానికి వాడుతారు. మొక్కల్లో సహజంగా తయారయ్యే ఇటటరు ఆబ్సిసిక్ , మాలిక్ హైడ్రజైడ్ , ట్రై-అయిదో బెంజాయిక్ ఆమ్లం. ఆలుగడ్డ, ఉల్లిపాయలు నిలువలో మొలకెత్తకుండా చేయడానికి, గింజలు మొలకెత్తకుండాను, మొక్కల ఎత్తును తగ్గించి, గుబురుగా పెరగడానికి, త్వరగా పూత రావటానికి వాడుతారు.

5. ఇథలీన్: ఇది గాలి రూపంలో పని చేస్తుంది. కాయలు త్వరగా పండటానికి, మంచి రంగు రావడానికి తోడ్పడుతుంది. మామిడి, అనాస మొక్కలలో పూత రావటానికి తోడ్పడుతుంది.


## లిల్లీ పంటను ఇలాంటి నేలలో వేస్తేనే దిగుబడులు వస్తాయి..


లిల్లీ మురిపిస్తుంది. సువాసన లాభాలతో రైతుల మనస్సును మైమరిపిస్తోంది. పెద్దగా చీడపీడల బెడద లేకపోవడంతో సంప్రదాయ పంటలను వదిలిపెట్టి ఉద్యాన పంటలను ఎంచుకుంటున్నారు యువరైతులు. ముఖ్యంగా చీడపీడల లేని లిల్లీ సాగును ఎంచుకుంటున్నారు. దీంతో కొంతమంది రైతులు లిల్లీ పంటతో మంచి దిగుబడులను సాధిస్తు మార్కెట్లో లాభాలను అర్జిస్తున్నారు. అసలు లిల్లీ పంటకు ఎలాంటి నేలలు అవసరం, దానికి ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలనే వివరాలు మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాం

### రోజు వారి ఆదాయాన్ని పొందవచ్చు

లిల్లీ పంటను ఒకసారి నాటితే.. మూడేళ్ల వరకు పూల ద్వారా రోజు వారి ఆదాయాన్ని పోందవచ్చు.. ఈపంటకు ఇతర ఉద్యాన పంటల లాగా నర్సీరిలపై ఆధారపడే అవసరం లేదు.. ఎందుకంటే ఈపంట సాగుకు అవసరమైన దుంపలను తోటి రైతుల నుంచి సేకరించుకునే సౌలభ్యం ఉంది. మూడేళ్ల వయసున్న తోటల నుంచి సేకరించిన దుంపలను నాటేందుకు వినియోగించాలి. ఈపంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు అయితే తేలికపాటి ఇసుక నేలలు, ఒండ్రు నేలల, ఎర్ర గరప నేలలు, వీటి సాగుకు చక్కటి అనుకూలంగా ఉంటాయి. పంట వేసిన పొలంలో నీరు నిల్వ ఉండకుండా మురుగు నీటి వసతి కల్పించాలి. లేకుంటే అనేక రకాల వ్యాధులు వ్యాపించి దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది.

సంవత్సరం పొడవునా ఆదాయాన్ని అందించే లిల్లీ పూల సాగు రైతులకు మంచి లాభాల బాట పట్టిస్తోంది. . పరిమళాలు వెదజల్లే లిల్లీ






పూలను అలంకరణలోను, బొకేలు, సుగంధ తైలాలు ఉత్పత్తిలోనూ అధికంగా వినియోగిస్తారు.

దాంతో లిల్లీ పూలు వాణిజ్యపరంగా ప్రపంచ మార్కెట్లో సైతం అన్ని కాలాల్లో నిలకడైన ధర లభిస్తుండడం వల్ల చాలా మంది రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. లిల్లీ పూలు సమశీతోష్ణ స్థితి కలిగిన వాతావరణ పరిస్థితుల్లో పెరిగి అధిక దిగుబడులను ఇస్తాయి. ఎకరానికి 60వేల నుంచి 70వేల దిగుబడి వస్తుంది. లిల్లీ పూలను తామర పురుగులు, పేనుబంక, మొగ్గ తొలుచు పురుగు, నెమటోడులు ఆశించే అవకాశం ఎక్కువగా ఉంది.. కాబట్టి ఎప్పటికప్పుడు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గతంలో కంటే ఇప్పుడు పెట్టుబడులు బాగా పెరిగిపోయాయి. మారుతున్న పరిస్థితులు కాలానుగునంగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కనీస మద్దతు ధర లేక రైతులు విలవిల లాడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నాకు. ఇక కౌలురైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇలాంటి పరిస్థితులో లిల్లీ పూలసాగు రైతులకు మరింత చేరువగా ఉంటుది. ఒక్కసారి నాటితే మూడు సంవత్సరాల పాటు దిగుబడులు పోందవచ్చు. పెట్టిన పెట్టుబడులు కంటే ఎక్కువ లాభాలను అర్జించవచ్చు.. పూలకు మార్కెటు అన్ని వేళ్లలా ఉంటుది. మరీ ఇంకెందుకు అలస్యం మరీ స్టాట్ చేద్దామా..

## కొబ్బరిలో అంతర పంటగా కర్పూర రకం అరటి - రూ.18 లక్షల ఆదాయం



ఓ స్ఫూర్తి మనిషిని బుషిని చేస్తుంది. ఓ ప్రోత్సహం ఉన్నత శిఖరాలకు చేరుకుంటుంది. ఓ ప్రేరణ ఎందరికో మార్గదర్శకం ఆవుతుంది%ో%కంప్యూటర్ వదిలి నాగలి పట్టాడు.. వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపిస్తున్నాడు నెల్లూరుకు చెందిన రైతు ప్రసాద్. ఉన్నతమైన చదువు, అమోరికాలో మంచి ఉద్యోగం. లక్షలలో జీతం అయినా ఎదో ఆసంతృప్తి, ఎదో సాధించాలని తపన. వ్యవసాయంపై ఇష్టంతో సొంత ఊరుకు చేరుకున్నాడు. ఆ యువరైతు గురించి మనం ఇప్పుడు ఏరువాకలో తెలుసుకుందాంపలువురికి ఆదర్శప్రాయం: నెల్లూరు జిల్లా, కె కోట మండలం, సాగిపాడు మండలంలో అతనికి 25 ఎకరాల మెట్ట భూమి ఉంది. ఎలాగైనా ప్రకృతి వ్యవసాయం చేసి పలువురికి ఆదర్శప్రాయం అవ్వాలని అనుకున్నాడు. అంతే ఉద్యోగం మానేసి కొన్ని రోజులు పాలేకర్ వద్ద శిక్షణ పొందాడు. ప్రకృతి వ్యవసాయం చేయడం నేర్చుకున్నారు. ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పొలంలో దిగిపోయాడు.

ఇప్పుడు ఆఇంజనీర్ చేసిన అద్భుతాలను చూసేందుకు చాలా ప్రాంతాల నుంచి రోజుకు వంద మంది దాకా రైతులు వస్తున్నారు.

అంతర పంటగా కర్పూరం రకం అరటి: ప్రసాద్ వ్యవసాయంతో పాటు వాటి అనుబంధ వ్యాపకాలపై కూడా ఆసక్తి ఏర్పడింది. ముందుగా తనకున్న పొలంలో కొబ్బరి, అందులో అంతర పంటగా కర్పూరం రకం అరటి మొక్కలను నాటాడు. వీటికి తోడు కోకో, పశు గ్రాసం సాగును కూడా ప్రారంభించాడు. యంత్రాలకు బదులు చిన్నపాటి టిల్లర్ ను రంగంలోకి దింపాడు. కూలీల సమస్యలను కూడా తగ్గించుకున్నాడు. ఇలా రసాయనాలు తగ్గించుకుంటూ పొలం మొత్తం గో ఆధారిత వ్యవసాయం మొదలు పెట్టాడు. రసాయన ఎరువులను బదులుగా మొక్కల వద్ద ఆవు పేడతో నింపడం ప్రారంభించాడు. మొక్కల్ల మొదళ్ల వద్ద 9 అంగుళాల లోతు గుంతలు తీసి వర్షపు నీరు ఇంకేలా చేశారు.. కొబ్బరి ఆకులను కూడా సేంద్రీయ ఎరువుగా తయారు చేసుకుని వాడటం ప్రారంభించాడు. పొలంలో నాటిన మొక్కలు మొత్తానికి మల్చింగ్ చేయడంతో నీటి వాడకం కూడా గణనీయంగా తగ్గింది.రూ.18 లక్షల ఆదాయం: ప్రసాద్ వ్యవసాయం ప్రారంభించినప్పుడు అతని పొలంలో సాగునీటి సమస్య తీవ్రంగా ఉండేది. నేల పరిస్థితులను గమనించి తక్కువ నీటితో ఎక్కువ ఫలసాయం వచ్చేలా పాలేకర్ విధానాలు అమలు చేశారు. జీరోబడ్జెట్ సాగు ప్రారంభించారు. ఆవుపేడ, ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతంతో రసాయనక ఎరువుల ఖర్చు తగ్గించుకున్నాడు. మల్చింగ్ విధానాలు అమలు చేసాడు. బహుళ పంటలు పండించడం ద్వారా రూ.18 లక్షల ఆదాయం సంపాదిస్తున్నాడు. విజయవాడలో సేంద్రీయ ఉత్పత్తులను విక్రయించడానికి రిటైల్ అవుట్లెట్ తెరవడం ద్వారా కూడా మంచి ఆదాయం వస్తోందని ప్రసాద్ సగర్వంగా చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరిగిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేటి రోజుల్లో వ్యవసాయం దండగ కాదు పండగ అని నిరూపించారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలడు అని నిరూపించాడు ఇంజనీర్, రైతురాజు అని నిరూపించాడు ఆ యువరైతు, వ్యవసాయంలో ఎలాంటి ఒత్తిడి ఉండదన ఈరైతు ఆరోగ్యకరమైన జీవితం గడుపుతూ, ప్రకృతితో మమేకం కావచ్చు అంటున్నాడు ప్రసాద్. అందుకే యువత వ్యవసాయంలోకి రావాలని పిలుపు నిస్తున్నారు.